ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శుక్రవారం 29-05-2026 పేజీలు : 16

## ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ



5 పేజీలో...

- జార్ఖండ్ రాజకీయ పరిణామాలపై ఏఐసీసీ అధినేతకు నివేదిక

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

16 పేజీలో...

## నిరుపేదలకు స్వంత ఇళ్లు ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

7 పేజీలో...



## తాడిచర్లలో 'చోటా' నేత
# ఇసుక దందా!



5 పేజీలో...

## స్వచ్ఛతే లక్ష్యం..

-వార్డులో చెత్తకుండీల ఏర్పాటు

### కౌన్సిలర్ చింతల వసంత

బెల్లంపల్లి, జూన్ 1: బెల్లంపల్లి పట్టణంలోని 15వ వార్డు పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ వార్డు కౌన్సిలర్ చింతల వసంత సొంత నిధులతో పలు ప్రాంతాల్లో చెత్తకుండీలను ఏర్పాటు చేశారు. టేకులబస్తి లోని గుడి పక్కన ఉన్న రోడ్డుపై గత కొంతకాలంగా చెత్త వేయడం వల్ల స్థానికులు, విద్యార్థులు, వృద్ధులు, ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

చెత్తలోని వ్యర్థాల కోసం వచ్చే వీధి కుక్కలు, ఆవులు, పందుల కారణంగా చెత్త కాలువల్లోకి చేరి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో వార్డులో అవసరమైన ప్రాంతాల్లో నూతన చెత్తకుండీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వార్డ్‌లోని

ప్రజలు చెత్తను రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా చెత్తకుండీల్లోనే వేయాలని, వార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కౌన్సిలర్ చింతల వసంత కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చింతల లోకేశ్వర్‌తో పాటు స్థానిక మహిళలు, బస్తివాసులు పాల్గొన్నారు.

## బస్సులు లేక ప్రయాణికుల ఇబ్బందులు



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లో కిక్కిరి పోయిన బస్టాండ్ కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలు  చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడానికి వెళ్లి తిరుగుప్రయాణం లో జనాలు ఒక్కసారి రావడం తో బస్టాండ్ కిక్కరిసిపోయింది. బస్సులు బస్టాండ్ కు రావడంతో  బస్ కోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. పుష్కరాల సమయంలో నైనా బస్సులను ఎక్కువగా బస్సులను ఈ రూట్ల లో నడిపిస్తే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని ప్రయాణికులు ప్రూభుత్వాన్ని కోరుకుంటున్నారు.

## ఆర్టీసీ కార్మికులు ను వెంటనే ప్రభుత్వ ములో విలీనం చేయాలి

మధిర,జూన్1(విజన్ ఆంధ్ర)ఆర్టీసీ కార్మికుల విలీన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి. కార్మికులకు నష్టం లేకుండా విలీనం చేయాలి విలీన కమిటీలో అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలను భాగస్వాములు చేయాలి రిటైర్డ్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి ఉద్యోగ భద్రత కల్పించాలి అలవెన్సు  పెంపుదలపై వెంటనే సర్కులర్ విడుదల చేయాలి జూనియర్ అసిస్టెంట్ తో సహా అన్ని రకాల ప్రమోషన్లు ఖాళీలను భర్తీ చేయాలి తదితర డిమాండ్లపై జూన్ 1న బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని  ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మధిర డిపో వద్ద ఉదయం  నుంచి డిమాండ్స్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ంషట నాయకులు జె. పద్మావతి, ఎష్ట్ర. కోటయ్య, జోగేశ్వరావు, ుజచీ రెడ్డి, నాగరాజు, వెంకటలక్ష్మి, టి. పద్మావతి, ఐ. కోటేశ్వరరావు లు పాల్గొన్నారు.




# పేదల సొంతింటి కలను నెరవర్చడమే ప్రభుత్వ లక్ష్యం

భూపాలపల్లి జిల్లా జూన్ 01( విజన్ ఆంధ్ర ) మొగుళ్లపల్లి మండల కేంద్రంలో శ్రీమతి క్యాతరాజు స్వాతి  దశరథం గార్ల నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే  మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం మరియు సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయాలు కల్పించి ఆర్థికంగా మహిళలను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేర్లపై మంజూరు చేయడం ద్వారా కుటుంబ ఆస్తులపై మహిళలకు యాజమాన్య హక్కులు కల్పిస్తున్నామని అన్నారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే  తెలిపారు. ఈ కార్యక్రమంలో



స్థానిక సర్పంచ్ ,ప్రజాప్రతినిధులు, అధికారులు ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.


## నల్లమల అడవుల్లో పురావస్తు శాఖ సర్వే

# మా బాల్కొండలో సర్వే సంగతి ఏమిటి ?

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) జూన్ 01: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నల్లమల అడవుల్లో పురావస్తు శాఖ సర్వే చేయనుంది. సాంస్కృతిక వారసత్వ సంపదను వెలికితీయడానికి ఈ సర్వే ఉపయోగపడు తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ వెల్లడించారు. బాగానే ఉంది, కానీ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో కూడా అనేక చరిత్రాత్మక కట్టడాలు భూ అశీతర్భాగంలో ఉన్నాయి వీటిపై తెలంగాణ ప్రభుత్వం భారత పురావస్తు శాఖ(ూూ×) కు లేఖ వ్రాయాలని అల్లకొండ (బాల్కొండ) ఖిల్లా పరిరక్షక సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్, అధ్యక్షులు బుసం సత్యనా రాయణ, కార్యనిర్వాహ అధ్యక్షులు బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు సోమవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వారూ వివరిస్తూ తెలంగాణ ప్రభుత్వశీ కూడా నిజామాబాదు జిల్లా పూర్వ అల్లకొండ ఖిల్లా (1059) అంతర్భాగంలో శితిలామై పోతున్న కట్టడాలపై సర్వే ఎందుకు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. అల్ల కొండ (బాల్కొండ) లో కూడా ఈ పరిశోధనల ద్వారా భవిష్యత్తులో ఎకో-టూరిజం (జుఏశీ-ుశీబతీ-ఱంఎ) అభివృద్ధికి సరికొత్త అవకాశాలు లభిస్తాయని వారూ ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మాజీ ఆర్మీ జవాన్ ఖిల్లా చౌకిదార్ గ పనీ చేసినప్పుడు భారీ వర్షలకు పూర్వపు నాణ్యాలు లభించా యని,పూర్వం ఫిరంగీలల్లో వాడిన మందు గుండు రాయు (01)బంతి తో పాటు మట్టి పాత్రలు (02) భారీ వర్షాలకు ఖిల్లాలో లభించడంతో వాటిని తెలంగాణ వారసత్వ సంపద కార్యాలయంలో తేదీ







21-11-2024 రోజున అదించడం జరిగిందని వారూ గుర్తు చేసారు. బాల్కొండ ఖిల్లా లో పరి షోదన చేస్తే కాకతీయుల గణపతి దేవుల శాతవాహనుల కాలం, సంప్రదాయాలు, భూ అంతర్భాగంలో సొరంగ మార్గాలు (ప్రాచీన రవాణా మార్గాలు) ఆది మానవుల జీవన విధానాలపై ఎంతో కీలకమైన సమాచారాన్ని లభించే అవకాశాలు ఉన్నాయని వారు వివరించారు. కావున తెలంగాణ ప్రభుత్వం (ఏఎస్ఐ) సర్వే ద్వారా మరుగున పడిపోయిన తెలుగు వారి వైభవం, ప్రాచీన చరిత్ర ప్రపంచానికి తెలిసే అవకాశం ఉంది. ఖిల్లాలో చారిత్రక ఆనవాళు మరింత బయటపడే అవకాశం ఉందని  వారు ప్రభు త్వానికి విజ్ఞప్తి చేస్తుంన్నారు.

# ఈ అక్రమ అరెస్టులు ఇంకా ఎంతకాలం....

## - రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు జిల్లెల వెంకట్ రెడ్డి.

## - పెండింగ్ బిల్లుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు సిద్ధమైన మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

నందిగామ:జూన్ 01(విజన్ ఆంధ్ర న్యూస్) :  గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్న మాజీ సర్పంచుల గొంతును ప్రభుత్వం పోలీసులతో నొక్కేస్తోందని,ఈ అక్రమ అరెస్టులు ఇంకా ఎంతకాలామని....?? రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు జిల్లెల వెంకట్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు సిద్ధమైన మాజీ సర్పంచులను నందిగామ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ అయంలో తెలంగాణ రాష్టంలో సర్పంచులు తమ శక్తివంచన లేకుండా తమ గ్రామాలను అప్పులు చేసి మరీ అభివృద్ధి చేశారని, అభివృద్ధి పనుల పేరుతో లక్షలాది రూపాయలు అప్పులు చేసిన సర్పంచులు నేడు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నారని,మూడు సంవత్సరాలు గడుస్తున్నా బిల్లులు చెల్లించకపోవడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. తమ హక్కుల కోసం నిరసన తెలపడం నేరమా...? అని ప్రశ్నించారు. అరెస్టుల ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని,ప్రభుత్వ మొండి వైఖరిని విడనాడి వెంటనే పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచులను ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో



మాజీ జెడ్పీటిసి ఈట గణేష్,చేగూర్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్ల విఠల్, మాజీ సర్పంచులు నర్సాప్పగూడా సర్పంచ్ గోవింద్ అశోక్, బండోనిగూడా సర్పంచ్ జెట్ట కుమార్, బుగ్గోనిగూడ సర్పంచ్ బండి రాజు, వీర్లపల్లి మాజీ ఎంపిటిసి శ్రీశైలం,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము వెంకటయ్య, రాజు, రాంబాబు,తుప్పుడు నర్సింహ,దార సురేష్, రాములు, నర్సింహా, చందు తదితరులు పాల్గొన్నారు.



## శివంపేటలో ఘనంగా బక్రీద్ వేడుకలు

చౌటకూర్ మే 28 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని శివంపేట గ్రామంలో ఈరోజు బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పండుగ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. చిన్నారులు, యువకులు, పెద్దలు కొత్త దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. మత పెద్దలు శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం సమాజానికి ఎంతో అవసరమని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని బక్రీద్ పండుగను ఆనందంగా నిర్వహించారు.

## ట్రిపుల్ ఐటికీ కలమడుగు పాఠశాల విద్యార్థులు ఎంపిక

జన్నారం, జూన్ 01 (విజన్ ఆంధ్ర) : ట్రిపుల్ ఐటికీ కలమడుగు పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో వున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన జాడి ఆంజనేయ ప్రసాద్, అయ్యోరు వైష్ణవి అనే ఇద్దరు విద్యార్థులు బాసరలోని ట్రిపుల్ ఐటికి ఎం పికైనట్లు ఆదివారంరోజున పాఠశాల ప్రధానోపాధ్యా యులు కట్ట రాజమౌళి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో ఒకరు జిల్లా స్థాయిలో రెండవ స్థానం, మరొకరు పా ఠశాల స్థాయిలో రెండవ స్థానం సాధించిన వీరిద్దరి కి ట్రిపుల్ ఐటిలో సీటు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల సూచనలు,సలహాల ప్రకారం విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను డిఇఒ యాదయ్య,ఎంఇఒ విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యా య బృందం అభినందించారు.

# వడదెబ్బతో మృతి చెందితే రూ.4 లక్షల పరిహారం

అక్కన్నపేట జూన్ 1: విజన్ ఆంధ్ర : వడదెబ్బ కారణంగా మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రూ. 4 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వడదెబ్బను ప్రకృతి విపత్తుగా ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో ఈ పరిహారం రాణ=ఖీ నిధుల నుంచి మంజూరు చేయబడుతుంది.

పరిహారం పొందాలంటే మరణం సంభవించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్, రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. వడదెబ్బ కారణంగానే మరణం సంభవించిందని నిర్ధారించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించడం తప్పనిసరి. పోస్టుమార్టం నివేదికలో మరణానికి కారణం "హీట్ స్ట్రోక్" లేదా "సన్ స్ట్రోక్" అని స్పష్టంగా నమోదు కావాల్సి ఉంటుంది.

మృతుడి మరణ ధృవీకరణ పత్రం, పోస్టుమార్టం నివేదిక, పోలీస్ ఎఫ్ఐఆర్, ఆధార్ కార్డు, వారసుల బ్యాంకు ఖాతా వివరాలు, రెవెన్యూ మరియు వైద్య అధికారుల ధృవీకరణ పత్రాలతో తహసీల్దార్ లేదా ఎంఆర్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

దరఖాస్తును పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఆమోదంతో పరిహారాన్ని వారసుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. వడదెబ్బ మరణాల విషయంలో ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# అగ్నివీర్ జవాన్ ఎంపికైన రైతు బిడ్డ కార్తీక్

దౌల్తాబాద్ జూన్ 01(విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం నద్యనాయక్ గ్రామం భాగ్యతండ కి చెందిన కార్తీక్ తండ్రి రైతు దేశానికి అన్నం పెడితే కొడుకు అ గ్ని వీర్ జవాన్ గా దేశ సేవకు వెళుతున్నాడు వ్యవసాయ కుటుంబం నుంచి అగ్నివీర్ జవాన్ కు సెలెక్ట్ అయిన కార్తీక్ తండ్రి వల్యనాయక్ తల్లి బుజ్జి బాయి వ్యవసాయం చేసుకుంటూ తన ఇద్దరు కుమారులు చదువుకుంటూ వ్యవసాయంలో తండ్రికి సాయం చేస్తూ ఉండేవారు అగ్నివీర్ నియామకం లో కార్తీక్ ఉత్తీర్ణుడైనాడు. దేశ సేవ చేయడానికి గొప్ప అవకాశం లభించింది అని కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా కంచర్ల నరేష్ రెడ్డి..

మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ నూతన కమిషనర్ గా కంచర్ల నరేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ రాముడుగు విజయనంద్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతపై వెళుతుండగా, భువనగిరి మున్సిపల్ లో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న కే నరేష్ రెడ్డి, మరిపెడ కమిషనర్ గా వచ్చారు. మున్సిపల్ చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయనంద్ కు వీడ్కోలు పలికి, సన్మానించారు, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కమిషనర్ గా బాధ్యతలను స్వీకరించిన నరేష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు గంట్ల గౌతమ్ రెడ్డి,మేరుగు



రాము,జాటోత్ సురేష్,గంట్ల మహిపాల్ రెడ్డి, భాస్కర్, రాములు , తిరుపతి,నీల లచ్చిరాం, బేబీ రవి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాల్కొండకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్,తెలంగాణ పబ్లిక్ స్కూల్ దుళ్లేనా ?

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్కే.సి) జూన్ 01:- మార్పు కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోగానే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యా వికాసం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ తో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి కాకపోవడం ఏమిటని వెంటనే బాల్కొండ కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేసారని కానీ నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కేంద్రానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ తో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి కాకపోవడం పట్ల బాల్కొండ సీనియర్ సిటిజెన్ రిటైర్డ్ రీజినలా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, ఎన్. సి. సి (ఆర్మీ) వింగ్ ప్రథమ అధికారి రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానికుల సంతకాలతో కూడిన వినతి పత్రంలో బాల్కొండ కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేయాలని కోరారు.బాల్కొండ లో మోడల్ స్కూల్ మూడు వైపులా పై రెండు విద్యాసంస్థలకు అనువైన ప్రభుత్వ స్థలం ఉందని,ఈ భూముల్ని కొందరు ఆక్రమిస్తు వ్యవసాయ భూములుగా మర్చి వేస్తున్నారని ఇట్టి భూముల్లోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేయాలని నర్సింగ్ రావు పంపిన వినతి పత్రంలో కోరారు.

అందరూ ఏం. ఎల్. ఏ. లు యోదాను యోధులే నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కేంద్రం నుండి యోధాను యోధులైన




స్వర్గీయ అర్గుల రాజారాం, సుశీల రాజారాం గద్దం, (కాంగ్రెస్) మధుసూదన్ రెడ్డి(టి.డి.పి) కేఆర్ సురేష్ రెడ్డి (కాంగ్రెస్) నుండి మూడు సార్లుగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్ గా కూడా పని చేసారు.ప్రశాంత్ రెడ్డి (టి.ఆర్. ఏస్)రెండు సార్లు ఏం.యెల్.ఏ గా ఎన్నికై గతంలో బి.ఆర్.ఏస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా బాల్కొండ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించటం విశేషం.ఇది ఇలా ఉండగా బాల్కొండ యం. ఎల్. ఏ గ పోటీచేసిన స్వల్ప మేజారిటీ తో ఓడిపోయినా ముత్యాల సునిల్ బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గానికి ప్రతినిత్యం వహిస్తూ ప్రభుత్వ తరపున అనేక ప్రజా సమస్యలు తీరుస్తున్నారు. పైగా రాష్ట్ర కనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ గ ఈరవత్రి అనీల్ కూడా బాల్కొండ మండలం కిసాన్ నగర్



కు చెందిన వారూ కావటం విశేషం,వీరు ఇద్దరూ ప్రభుత్వంలో ఉండి కూడా యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ తో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను బాల్కొండ నియోజక వర్గ కేంద్రానికి మంజూరి చేయించడంలో పూర్తిగా విఫలం అయ్యారని బాల్కొండ నియోజక వర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు. దేశ స్వాతంత్రం నుండి బాల్కొండకు బస్టాండ్ లేదు పేరుకే బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం దేశ స్వాతంత్రం నుండి బాల్కొండ లో లేదు. ప్రయాణికులు రోడ్డు ప్రక్కనే నిలుచుని వివిధ ప్రాంతాలకు వెళ్ళు న్నారు. బాల్కొండ కు నూతన బస్టాండ్ ను 25-02 -1991 పూర్వపు రోడ్లు భవనాల శాఖ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డి ప్రారంభించారు.అప్పట్లో బాల్కొండ ఏం.యెల్. ఏ గా కే.ఆర్. సురేష్ రెడ్డి ఉన్నారు బాల్కొండ బస్టాండ్ ప్రారంభించిన వారం రోజుల్లోనే బస్సులు బస్టాండ్ లోకి రావడం ఆగిపోయాయి, ఆ వారం లోనే కొందరు దోశీగలు బస్టాండ్ లోని బెంచీలు ఎత్తుకెళ్లారు, ప్రస్తుతం ఈ బస్టాండ్ ప్రేమికులతో పాటు మందు బాబులకు అడ్డాగా మారిపోయింది.

# యు ఆర్ ఎస్ పాఠశాలకు పక్కా భవన నిర్మాణం ఏర్పరచాలి

- బిఆర్ఎస్వి తరపున వినతి పత్రం అందజేత.రేకుల పాఠశాలలో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు అరకొర సౌకర్యాలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు
- బిఆర్ఎస్వి నాయకులు కొల్లోజ్ దిలీప్ కుమార్



భూపాలపల్లి జిల్లా జూన్ 01(విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల కు పక్కా భవన నిర్మాణం కావాలని. లేనియెడల మంచి భవనానికి పాఠశాలను మారాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి బి ఆర్ఎస్వి జిల్లా నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్ మాట్లాడుతూ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల పక్కా భవన నిర్మాణం కొరకు పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి ఆ ప్రైవేటు భవనం శిథిలావస్థలో ఉన్నది అలాగే జనావసమధ్యలో రెసిడెన్షియల్ పాఠశాల ఉండడం కారణంగా విద్యార్థులకు ఆహ్లాదకరమైన మంచి విద్య ఇవ్వలేకున్నారు అలాగే గతంలో అదే పాఠశాలలో జరిగినటువంటి దుర్ఘటనను దృష్టిలో ఉంచుకొని ఆ యొక్క పాఠశాలను పక్కా భవనానికి నిర్మించాలి లేనియెడల ఏదైతే ఆహ్లాదకరమైన వాతావరణ ఉన్నటువంటి మరొక భవనానికి మార్చి విద్యార్థులకు సంబంధించిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తే ఈ యొక్క అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అడ్మిషన్లు పెరిగి అభివృద్ధి జరుగుతుందని చాలామంది నిరుపేద , అనాథ పిల్లలకు ఆశ్రయమైతుందని అన్నారు ఈ నెలలో పాఠశాలలు పునర్ ప్రారంభం కాబోతున్నాయి కాబట్టి. త్వరగా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల మరొక భవనానికి మార్చి పాఠశాలకు గుర్తింపు తేవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం పక్షాన కలెక్టర్ గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు భూక్య హరీష్ నాయక్, కత్తి వినయ్ కుమార్ గౌడ్, కొమ్ము దేవేందర్ యాదవ్, ఎండి అప్పు, సిహెచ్ రమణ, దాసరి నాగేష్, కల్లేపల్లి ప్రేమ్చేత్ తదితరులు పాల్గొన్నారు.



# "పొగాకు వద్దు - ఆరోగ్యమే ముద్దు"

## అంటూ ర్యాలీ నిర్వహించిన

## - వైద్య, ఆరోగ్య సిబ్బంది

మానపాడు జూన్ 01 (విజన్ ఆంధ్ర) : జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం"పై మానోపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. పొగాకు ఒక స్లో పాయిజన్ అని, సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ, జర్దా వాడటం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, గుండెపోటు, పక్షవాతం, బిపి, షుగర్ వంటి అసాంక్రమిక వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం పొగాకు వల్ల ప్రతి 6 సెకన్లకు ఒకరు చనిపోతున్నారు. జుాలూ-2003 చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నేరం. పాఠశాలలు, కళాశాలలకు 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు అమ్మితే జరిమానా, జైలు శిక్ష ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. పొగాకు అలవాటు మానాలనుకునే వార్యూంజ మానోపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్ సెంటర్ను సంప్రదించాలని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 104 కు ఫోన్ చేసినా సలహాలు పొందవచ్చు. మీ ఆరోగ్యం, మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. ఈ రోజే పొగాకును వదిలేయండి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి , సూపర్వైజర్, ఎమ్ ఎల్ హెచ్ పి, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు, గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, పాఠశాల విద్యార్థులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం గ్రామ వీధుల్లో "పొగాకు వద్దు - ఆరోగ్యమే ముద్దు" అంటూ ర్యాలీ నిర్వహించారు. మనో పాడు గ్రామాన్ని "పొగాకు రహిత గ్రామం"గా తీర్చిదిద్దుతామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు.

# పేదింటి ఆడబిడ్డ చిరునవ్వే కళ్యాణ లక్ష్మి పథకం విజయానికి నిదర్శనం

## - ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, జూన్ 01 (విజన్ ఆంధ్ర): పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం సామాజిక భద్రతకు ప్రతీకగా మారిందని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండలం, మున్సిపాలిటీకి చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ.38,00,618 విలువైన ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై వివాహ ఖర్చుల భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవర వెంకట్ రెడ్డి, రాములు గౌడ్, దావల్గారి గోపాల్ రెడ్డి, పెంటయ్య గౌడ్, వీరేందర్ రెడ్డి, పడాల రాములు, ప్రభాకర్, గౌడిచర్ల శ్రీనివాస్, గోటూరి రామచంద్రయ్య గౌడ్, మైపాల్ రెడ్డి, పాండు యాదవ్, శ్రీనివాస్ గౌడ్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతనే నవనిర్మాణ సభ పెట్టుకోవాలి

- బిజెపి పప్పులు ఇక్కడ ఉడకడం లేదని దొడ్డిదారిన పవన్ కళ్యాణ్ ని పంపిస్తున్నారు
- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 1 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం రోజున రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తరువాతనే నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని,తెలంగాణ అస్తిత్వం,ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ బీజేపీ ఎజెండా మోస్తున్నారన్నారు.తెలంగాణ మీద విషం కక్కి తెలంగాణ ప్రజల చూపు పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు.తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం మానేసినా అని బహిరంగంగా చెప్పిన వ్యక్తి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే మాకు అభ్యంతరం లేదు కానీ ఇక్కడ నవ నిర్మాణ సభ పెడితే తీవ్ర ఆక్షేపిస్తున్నామని,
కన్న తల్లికి గాజులు కొనలేని వాడు పినతల్లికి ఒడ్డాణం చేస్తారని సమేత ఉంది కుట్ల రాయి తీయలేని వాడు..ఎట్లా రాయి తీస్తాడా అని ప్రశ్నించారు. తెలంగాణ అస్తిత్వం ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడిన



పవన్ కళ్యాణ్ బిజెపి అజెండా మోస్తున్నారన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దీన్ని ప్రతి తెలంగాణ బిడ్డ వేడుకలు పండుగలు జరుపుకుంటామన్నారు. భారతీయులుగా ఇతర రాష్ట్రాల గౌరవించాలి అవమానపరచుకోవద్దన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను పోరాటయోదులను గుర్తించాలని ప్రభుత్వం కమిటీ వేసి ముందుకు పోతుందని వారిని గుర్తించి గౌరవించాలని ప్రభుత్వ కార్యక్రమం చేస్తుందన్నారు. నవనిర్మాణ సభ గుజరాత్ కేరళ ఉత్తరప్రదేశ్ తమిళనాడులో ఎందుకు పెట్టడంలేదని ప్రశ్నించారు. హీరోగా ప్రేమిస్తాం ఆదరిస్తాం కానీ రాజకీయ నాయకుడుగా తెలంగాణ వ్యతిరేకిగా ఉన్న పవన్ కళ్యాణ్ ను నిర్వహిస్తామని, విశాఖ ఉక్కులు ప్రైవేటు పరం చేస్తుంటే గుడ్లప్పగించి చూసింది నువ్వేనని అన్నారు. తెలంగాణలో విద్వేషాలు రెచ్చగొట్టేలా బిజెపి చేస్తుందని ఆరోపించారు. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చేయదం లింగమూర్తి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, మున్సిపల్ చైర్ పర్సన్ దండి, లక్ష్మి వైస్ చైర్మన్ చిత్తారి పద్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ఏఎంసి వైస్ చైర్మన్ బంకచందు, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ఏఎంసీ డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్,అక్కు శ్రీనివాస్ వడ్డేపల్లి వెంకటరమణ గంపల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్

గజ్వేల్, 01 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించిన గణేష్ రెడ్డిని మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగ్ రావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో ఆయనను కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి పాలకమండలి తో కలిసి నూతన కమిషనర్ సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## వడ దెబ్బతో తాడిచర్ల పారిశుద్ధ్య కార్మికుడు మృతి



మల్హర్, జూన్ 01 విజన్ ఆంధ్ర : జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మల్హర్ రావు మండలం, తాడిచర్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. తాడిచర్ల గ్రామపంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న ఇందారపు చిన్న రాజయ్య అనే వ్యక్తి సోమవారం రోజున వడదెబ్బకు గురై మరణించారు. రోజువారీలాగే సోమవారం రోజున కూడా ఆయన గ్రామంలో తన విధుల్లో నిమగ్నమయ్యారు. అయితే, ఎండ తీవ్రత విపరీతంగా ఉండడంతో ఒక్కసారిగా వడదెబ్బ తగిలి కుప్పకూలిపోయారు. స్థానికులు గమనించేలోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు. నిరుపేద కుటుంబానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు విధి నిర్వహణలో ఉంటూ ఎండ దెబ్బకు మృతి చెందడంతో తాడిచర్ల గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

# చర్లపల్లి నుంచి పెట్రోల్ చీకటి దందా..

మేడ్చల్/బోడుప్పల్,జూన్ 01(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోడుప్పల్, మల్లాపూర్, చర్లపల్లి, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో అక్రమ పెట్రోల్, డీజిల్ దందా జోరుగా సాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్లపల్లిలోని ఆయిల్ డిపోల నుంచి బయలుదేరే ట్యాంకర్ల నుంచి ఇంధనం చోరీ చేసి రహస్య ప్రాంతాల్లో నిల్వ చేసి విక్రయిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. పరిశ్రమల ప్రాంతాలు, ఖాళీ షెడ్లు, నిర్మానుష్య ప్రాంతాలను కేంద్రాలుగా చేసుకుని కొందరు అక్రమ వ్యాపారులు ఈ దందా నిర్వహిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్యాంకర్ల నుంచి ఇంధనం తీసి తక్కువ ధరలకు విక్రయించడం, కల్తీ చేసి మార్కెట్‌లోకి పంపించడం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలుగుతోందని అంటున్నారు. ఇలాంటి కేంద్రాల వల్ల ఎప్పుడైనా భారీ అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతాలకు సమీపంలో అక్రమంగా పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం వల్ల ప్రజల ప్రాణాలు సైతం ప్రమాదంలో పడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలు, విజిలెన్స్ అధికారులు, సివిల్ సప్లైస్ విభాగం, పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించి అక్రమ ఇంధన దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ట్యాంకర్ల నుంచి చోరీ.. రహస్య అడ్డాల్లో విక్రయాలు..!**

చర్లపల్లి ఆయిల్ డిపోల నుంచి బయలుదేరే ట్యాంకర్ల నుంచి ఇంధనం చోరీ చేసి, బోడుప్పల్, మల్లాపూర్, ఘట్‌కేసర్ పరిసర ప్రాంతాల్లోని రహస్య అడ్డాల్లో నిల్వ చేసి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేల లీటర్ల ఇంధనం అక్రమంగా చేతులు మారుతున్నప్పటికీ, ఈ దందాపై పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**బోడుప్పల్ -- మల్లాపూర్ -- చర్లపల్లి -- ఘట్‌కేసర్ ప్రాంతాల్లో అడ్డాలు...?**

మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని బోడుప్పల్ లోని చెంగిచర్ల మై విలాస్ వెనుక ట్యాంకర్ల అడ్డా,రామకృష్ణ నగర్,ల మల్లాపూర్,గోకుల్ నగర్ రోడ్డు నెంబర్8,9,10,11 లలో భారీ ఎత్తున్న,పూసల గోదాంలో,వెనుక, చర్లపల్లి నుండి రాంపల్లి కి వెళ్ళే దారిలో స్మశాన వాటిక దగ్గర, ఘట్‌కేసర్ హెచ్పీ పెట్రోల్ గోదాం దగ్గర పంచార్ షాప్ ప్రక్కన్న,ఓ.ఆర్.ఆర్,తుక్కుగూడ ప్రాంతాల్లో అక్రమ ఇంధన నిల్వ కేంద్రాలు, రహస్య అడ్డాలు ఉన్నాయనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. పరిశ్రమల ప్రాంతాలు, ఖాళీ యార్డులు, నిర్మానుష్య ప్రదేశాలను కేంద్రాలుగా చేసుకుని ఈ దందా సాగుతోందనే ప్రచారం జరుగుతోంది. అడ్డాలలో పదుల సంఖ్యలో వ్యక్తులు తిరుగుతూ ఎవ్వరైనా వారి అడ్డాలకు వెళ్తే బెదిరింపులు,గొడవలకు దిగుతారు. వారిని తప్పించి తిరిగి రావడం అసాధ్యమనే అంటూ ఉంటారు.

**చోరీ ఇంధనానికి అడ్డాలు.. అధికారులకు తెలియకుండా సాధ్యమేనా..?**

వేల లీటర్ల ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేయడం, ట్యాంకర్ల రాకపోకలు, రహస్య విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యవహారం అధికారుల దృష్టికి రాకుండా ఉండటం సాధ్యమేనా అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. వారికి అన్ని తెలిసిన ఎలాంటి చర్యలు తీసుకోకవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

**చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ :**

అక్రమ ఇంధన దందాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రహస్య అడ్డాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలు, ప్రభుత్వ ఆదాయానికి ముప్పుగా మారుతున్న ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉద్యమకారుల గుర్తింపునకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## - టీయూఎఫ్ ఫోరం జిల్లా నాయకులు

మల్హర్, మే 31 విజన్ ఆంధ్ర : హైదరాబాద్ లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం టీయూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి భూపాలపల్లి జిల్లా ఫోరం అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్‌ల నేతృత్వంలో ఉద్యమకారులు భారీగా తరలివెళ్లారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఉద్యమకారుల కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డిలు మాట్లాడిన అంశాలను జిల్లా ప్రతినిధులు గట్టయ్య యాదవ్, ప్రభాకర్ మీడియాకు వివరించారు. రాష్ట్రంలో తొలి, మలిదశ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, కాబట్టి ఎవరూ అధైర్యపడొద్దని, ప్రతి ఒక్క ఉద్యమకారుడిని ప్రభుత్వం గుర్తిస్తుందని అతిథులు హామీ ఇచ్చారన్నారు. ఉద్యమకారుల హామీల అమలుకు కమిటీ వేసిన సీఎం



రేవంత్ రెడ్డికి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి, మహదేవపూర్ మండల అధ్యక్షులు అక్రమొద్దిన్, అంకారి ప్రభాకర్, తొలిదశ ఉద్యమకారులు వామన్ రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సాంబలక్ష్మి, రాజేశ్వరి, తదితర ఉద్యమ కారులు పాల్గొన్నారు.

# తాడిచర్లలో 'చోటా' నేత ఇసుక దందా!

**అధికార పార్టీ అండతో యథేచ్ఛగా అక్రమ రవాణా..**

**అధికారులకే సవాల్ విసురుతున్న వైనం**

మల్హర్, మే 31 విజన్ ఆంధ్ర :మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. తాడిచర్ల గ్రామానికి చెందిన ఓ చోటా మోటా అధికార పార్టీ నాయకుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆసరాగా చేసుకొని ఇసుక దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నాడు. ఇటీవల వార్డు నంబర్‌గా పోటీ చేసి ఓడిపోయిన సదరు నాయకుడు.. ఎలక్షన్‌లో పెట్టిన పెట్టుబడిని రాబట్టుకోవాలనే దురాశతో ఏకంగా ఒక ట్రాక్టర్ కొనుగోలు చేసి అక్రమ ఇసుక రవాణా ద్వారా లక్షలు గడిస్తున్నాడు. తన వద్ద ఇసుక కొంటేనే ఇందిరమ్మ బిల్లులు అంటు బెదిరింపులు సదరు నాయకుని వద్ద ఇసుక కొనుగోలు చేస్తేనే 'ఇందిరమ్మ ఇళ్ల' బిల్లులు వస్తాయని, లేకపోతే బిల్లులు ఆపుతానంటూ లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, ఒక మండల స్థాయి అధికారితో కుమ్మక్కై ఈ అక్రమ రవాణాకు తెరలేపినట్లు పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. గత వారం క్రితమే కొయ్యూరు పోలీసులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేసి మైనింగ్ అధికారులకు అప్పగించారు. ఆ ఐదు ట్రాక్టర్లలో సదరు నాయకుని ట్రాక్టర్ సైతం పట్టుబడినప్పటికీ అతని తీరులో ఏమాత్రం మార్పు రాకపోవడం గమనార్హం.

**దోజర్ యంత్రంతో మానేరు గర్భం ఛిద్రం**

ఆదివారం ఉదయం అధికారులు విధుల్లో ఉండరనే ధీమాతో, లేదా అధికారుల అండదండలతోనే బహిరంగంగా మానేరు వాగులో తన ట్రాక్టర్‌కు బిగించిన దోజర్ యంత్రంతో ఇసుకను తోడుతూ మానేరు గర్భాన్ని ఛిద్రం చేస్తున్నాడు. 'నన్నెవడు ఆపేది' అంటూ అధికారులకే సవాల్ విసురుతున్నాడు. సదరు నాయకుడు ఇంతలా రెచ్చిపోవడానికి అధికార పార్టీకి చెందిన ఒక ముఖ్య నేత ఆశీస్సులు ఉండటమే కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు. "ఎన్నికల్లో పోటీ చేసి ఖర్చు పెట్టిన డబ్బులు నాకు ఎలా రావాలి? ఇసుక దందా చేస్తా.. మాది అధికార పార్టీ, మమ్మల్ని ఆపేటోడు ఎవడు?" అని సదరు నాయకుడు బహిరంగంగా వ్యాఖ్యానించడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్‌కు ప్రత్యేకంగా దోజర్ యంత్రాన్ని అమర్చి అడ్డగోలుగా ఇసుక దందా సాగిస్తున్నా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు నాయకుడు వ్యవహరిస్తున్న తీరు వల్ల తమ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని సొంత పార్టీ నాయకులే అంతర్గతంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, అధికార పార్టీ అగ్ర నాయకులు స్పందించి ఈ అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాలి.

# నిరుపేదలకు స్వంత ఇళ్లు ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

కాటారం, జూన్ 1 (విజన్ఆంధ్ర) : నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.
సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కాటారం, మల్హర్, మహాదేవపూర్, మహా ముత్తారం మండలాలకు చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంజూరు పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని ఈ రోజు పెద్ద ఎత్తున నాలుగు మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మంజూరైన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో అర్హులకు లబ్ధి జరగలేదని ఈ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు.
రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడ ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఒక సంవత్సరంలో 20 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలను మహిళలకు అందించామని తెలిపారు. మహిళలను బస్సులకు అధిపతులు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ
ఇందిరమ్మ ఇళ్ల మంజూరు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. మూడు విడుదల లబ్ధిదారుల అకౌంట్లో డబ్బు జమవుతుందని పూర్తి పారదర్శకంగా 360డిగ్రీల లో ఏఐ టెక్నాలజీ ద్వారా లబ్ధిదారుల విచారణ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఇందిర మహిళల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాల అందజేసి నిర్మాణం పూర్తి చేసేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ రోజు మొదటి విడతలో నిర్మాణాలు జరిపిన ఇందిరమ్మ ఇళ్లను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డిఓ రవీందర్,
ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామి పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య, పిఎసిఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ దారులందరు స్క్రీనింగ్ చేయించుకోవాలి

## - పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 01 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు అందిస్తున్న పెన్షన్ లలో అవకతవకలు జరగకుండా నిజమైన అర్హులకు పెన్షన్‌లను సక్రమంగా అందించాలన్న లక్ష్యంతో పెన్షన్ దారులకు స్క్రీనింగ్ నిర్వహించే కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయంలో. ఆర్.పి.లు స్వాతి, స్వర్ణలతల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమాన్ని పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. పెన్షన్ అందుకుంటున్న లబ్ధిదారులు తప్పక స్క్రీనింగ్ చేయించు కోవలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు సక్రమంగా అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని చంద్రారెడ్డి తెలియజేశారు. ఈ నెల 15 వరకు స్క్రీనింగ్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నేతలు యాదగిరి , సత్యనారాయణ రెడ్డి ,వెంకటేష్ గౌడ్, సురేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కొనలేక ఈటలపై దుష్ప్రచారం: జిల్లాల తిరుమల్ రెడ్డి

## - తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించరు,
## - బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 1,( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లాల తిరుమల్ రెడ్డి విమర్శించారు. ఈటల రాజేందర్‌పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన ఈటల రాజేందర్‌పై రాజకీయ మరుగుజ్జులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేని నాయకులు పోస్టర్ల రూపంలో బురదజల్లే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఈటల రాజేందర్ చేసిన పోరాటాలు, ప్రజల కోసం సాగించిన ఉద్యమాలు రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉందన్నారు. హుజూరాబాద్, మల్కాజిగిరి నియోజకవర్గాల ప్రజలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు విశేష ఆదరణ ఉందని తెలిపారు.

బీజేపీలో ఈటల రాజేందర్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొందరు వ్యక్తులు అసూయతో, వ్యక్తిగత ద్వేషంతో పార్టీని బలహీనపరిచే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోస్టర్ల పేరుతో జరుగుతున్న దుష్ప్రచారాలతో ప్రజల హృదయాల్లో ఆయన స్థానం ఏమాత్రం తగ్గదని స్పష్టం చేశారు.

ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి దుష్ప్రచారం వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లాల తిరుమల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈటల రాజేందర్‌కు బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు సంపూర్ణ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతమైతే అధికారంలోకి వచ్చే అవకాశాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.

# ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ

## - జార్ఖండ్ రాజకీయ పరిణామాలపై ఏఐసీసీ అధినేతకు నివేదిక

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈరోజు ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ూ×జజ) అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గేతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఇటీవల జార్ఖండ్ పర్యటనకు వెళ్లిన భట్టి విక్రమార్క. అక్కడ తాను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు, తాజా రాజకీయ పరిణామాలను ఈ సందర్భంగా ఖర్గేకు నివేదించారు.
జార్ఖండ్‌లో త్వరలో జరగబోయే రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హేమంత్ సోరెన్‌తో తాను జరిపిన చర్చల వివరాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఏఐసీసీ అధినేతకు వివరించారు. రాజ్యసభ ఎన్నికల్లో 'ఇండియా' (×చీణ×ూ) కూటమి భాగస్వామ్య పక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి, ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించడానికి జరుగుతున్న ప్రయత్నాలను ఆయన ఖర్గే దృష్టికి తీసుకెళ్లారు. రాజ్యసభ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగడంపై జార్ఖండ్ స్థానిక నాయకత్వంతో జరిపిన సంప్రదింపులను భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ప్రస్తావించారు. కూటమి ఐక్యతను చాటేలా జార్ఖండ్ కాంగ్రెస్ నేతలు శ్రమిస్తున్న తీరును ఆయన ఏఐసీసీ అధ్యక్షునికి వివరించారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జిల్లా స్థాయి సన్నాహక సమావేశం

తాండూరు పట్టణంలో ఈరోజు అనగా 01 జూలై 2026 ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమై గంజి మార్గంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా పైన ఉన్న హాల్లో ఈ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గారు ఈ సమావేశం ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం 250 గజాల ఇంటి స్థలం , గుర్తింపు కార్డు, హెల్త్ కార్డులు, గౌరవ వేతనం, రవాణా సదుపాయాలు, అయితే అంశాల గురించి చర్చించడం జరిగింది జూన్ 21న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో జరిగే కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఉపాధ్యక్షులు ఒంగొని శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఈడిగి సంజయ్ గౌడ్, ప్రకాష్ గౌడ్, జిలాని, శ్రీనివాస్, సుదర్శన్, తాండూర్ ఐక్యవేదిక అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, బంటారం బద్దేశ్వర్, కృష్ణ ముదిరాజ్, కేశవులు, ముజీబ్ ఖాన్, కాశీం పాషా , నాగేందర్, హేమంత్ కుమార్, వీరమని , తదితరులు తెలంగాణ ఉద్యమకారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల పారంభోత్సవాలు

## లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన అధికారులు,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 1,( విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహ ప్రవేశాల మహోత్సవం జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. మూడ్చింతలపల్లి, కేశవరం, గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మార్కెటింగ్ చైర్మన్ నరసింహులు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్, రెడ్డి ఆర్టిఏ కమిషన్ సభ్యులు జైపాల్ రెడ్డి లు లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. జిల్లాలోని ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను అధికారులు ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. ఇందులో భాగంగానే రంగురంగుల పూలతో, మామిడి తోరణాలతో, అందమైన రంగవల్లులతో ఇందిరమ్మ ఇళ్లను చూడచక్కని రీతిలో లబ్ధిదారులు ముస్తాబు చేసుకుని, తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. కేశవాపూర్ లోని చిట్టి మిల రేణుక మేర్పాటి పద్మ, బుడిగే మల్లేష్ ,మోరుగంటి వెంకటేష్, బుట్టెం కృష్ణారెడ్డి, లబ్ధిదారులకు చేత గృహప్రవేశాలు ప్రారంభోత్సవం చేయించారు. సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి సన్మానం

ముధోల్:01జూన్:విజన్ ఆంధ్ర : సర్పాపూర్ (జి) మండలానికి బదిలీపై వెళ్తున్నముధోల్ మండల పరిషత్తు కార్యాలయంలో నిధులు నిర్వహించిన సీనియర్ అసిస్టెంట్ నాజీమోద్దీన్ ను మాజీ ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. .ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్ మాట్లాడుతూ తన ఎంపీపీ గా చేసిన నాలుగు సంవత్సరాల హయాంలో సీనియర్ అసిస్టెంట్ నాజీమోద్దీన్ మంచి సేవలందించా రన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్, నాయకు లు మగ్దుమ్, సంజు,గౌతమ్ తో పాటు తదితరులు ఉన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



ముధోల్:జూన్ 01:విజన్ ఆంధ్ర. రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన ముధోల్ మండల కేంద్రంలో చోటు చేసుకున్నట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం తానూర్ మండల కేంద్రానికి చెందిన మిసడే సతీష్ (35) అనే వ్యక్తి ఆదివారం లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నడుపుతుండేవాడు. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఫోన్ చేయగా లిఫ్ట్ లేపలేదు. సోమవారం ముధోల్ మండల కేంద్రంలో జటా శంకర్ సమీపంలో సతీష్ మృతి చెందిన ట్లు ఎస్సై తెలిపారు. ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని అతివేగంతో నడుపుతూ రోడ్డు పక్కన గల మట్టి దిబ్బను బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వివరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతునికి కుమార్తె ఉన్నారు

## నూతన బోరు మోటారు బిగింపు..

పాపన్నపేట, జూన్ 1, విజన్ ఆంధ్ర: మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో పాపన్నపేటకు రెండు నూతన బోరు మోటర్లు వచ్చినట్లు పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తెలిపారు. సోమవారం గ్రామం లోని బుడగ జంగం కాలనీలో వార్డు సభ్యులతో కలిసి ఆమె బోరు మోటరు ను ప్రారంభించారు. నీటి సరఫరా కావడంతో కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్,వార్డు సభ్యులు,నాయకులు..శ్రీను,శ్రీరామ్ దుర్గయ్య, చోటు, రాజు, కిష్టయ్య, దోసని సంగమేశ్వర్, శివయ్య, ప్రవీణ్ గౌడ్, పోచయ్య పాల్గొన్నారు.



### ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు
# ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపునివ్వాలి

**ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి**

**డాక్టర్ పిడమర్తి రవి**

నేడు జహీరాబాద్‌కు విచ్చేసిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ ఉ ద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చి ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల స్థలం వెంటనే ఇయ్యాలని ఉ ద్యమకారులు ఏ రకంగా ఉద్యమించిన కూడా వారిని గుర్తించాలని ఉ ద్యమకారుల్లో ఉన్న కొన్ని రకాల సందేహాలను తీర్చినారు ఉ ద్యమకారులు కొంతమంది జైలుకు వెళ్లిన వారున్నారు కొంతమంది తరచుగా అరెస్టులకు గురైన వారు ఉన్నారు అలాంటి వారిని అందరిని కూడా గుర్తించి నియోజకవర్గాల వారీగా ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల స్థలం ను వెంటనే ఇవ్వాలని ఉద్యమకారుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడినారు ఈ సమావేశంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులు ఉపాధ్యాయులు



రామచందర్ భీమ్ వంశీ రిటైర్డ్ తాసిల్దార్ గడ్డం జనార్దన్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు పి.రాములు నేత ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి నారాయణరెడ్డి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మోహన్ టి ఎల్ ఎఫ్ నాయకులు డా.మదిరే సిద్ధన్న న్యాయవాదికారదాసు పవన్ ఉ పాధ్యాయులు సంజీవ్ గౌడ్ ఉపాధ్యాయులు జీవన్ ఉద్యమకారులు మహమ్మద్ ఇమ్రాన్ పేర్ల దశది అరవింద్ బాలు ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు పద్మ రమేష్ మొదలగు ఉ ద్యమకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల పారంభోత్సవాలు

**లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన అధికారులు,**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 1,( విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహ ప్రవేశాల మహోత్సవం జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. మూడ్చింతలపల్లి, కేశవరం, గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మార్కెటింగ్ చైర్మన్ నరసింహులు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్, రెడ్డి ఆర్టిఏ కమిషన్ సభ్యులు జైపాల్ రెడ్డి లు లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. జిల్లాలోని ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను అధికారులు ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. ఇందులో భాగంగానే రంగురంగుల పూలతో, మామిడి తోరణాలతో,



అందమైన రంగవల్లులతో ఇందిరమ్మ ఇళ్లను చూడచక్కని రీతిలో లబ్ధిదారులు ముస్తాబు చేసుకుని, తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. కేశవాపూర్ లోని చిట్టి మిల రేణుక మేర్పాటి పద్మ, బుడిగే మల్లేష్ ,మోరుగంటి వెంకటేష్, బుట్టెం కృష్ణారెడ్డి, లబ్ధిదారులకు చేత గృహప్రవేశాలు ప్రారంభోత్సవం చేయించారు. సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యూసుఫ్ పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పద్మ

పాపన్నపేట, జూన్ 1. విజన్ ఆంధ్ర; మండల పరిధిలోని యూసుఫ్ పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బెండల పద్మ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు, ఇప్పటివరకు హెడ్మాస్టర్ గా పని చేసిన మాలతీదేవి ఇటీవల పదవి విరమణ చేశారు. దీంతో పద్మ హెచ్ఎం గా మాలతీ దేవి నుండి చార్జి తీసుకున్నారు, ఈ సందర్భంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆమెకు అభినందనలు తెలిపారు.



# అదివాసులపై అక్రమ కేసులు, అరెస్టులు పోలీసుల తీరుకు పరాకాష్ఠ

**- తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య**

నిర్మల్ :జూన్ 01:విజన్ ఆంధ్ర : తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వెళ్లిన ఆదివాసులపై అక్రమంగా కేసులు బనాయించి, అరెస్టులు చేయడం పోలీసుల అనాగరిక చర్యకు నిదర్శనమని, ఈ తీరు తీవ్ర అనుమానాలకు తావిస్తోందని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య తీవ్రంగా ఖండించారు. రెండో తారీఖున నిర్వహించిన ప్రజాభావన ముచ్చటి కార్యక్రమంతో పాటు, ముఖ్యమంత్రి పర్యటనలో తమ విన్నపాలను అందజేసేందుకు వెళ్లిన ఆదివాసులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా వినతిపత్రాలు ఇవ్వడానికి వచ్చిన ఆదివాసుల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు అత్యంత దారుణంగా ఉందన్నారు. ముఖ్యంగా గిరిజన మహిళల పట్ల పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం, వారిని అవమానించేలా ప్రవర్తించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులపై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆదివాసుల గొంతు నొక్కే ప్రయత్నంలో భాగంగానే ఈ అక్రమ అరెస్టులు జరిగాయని, తుడుందెబ్బ తరఫున ఈ అరెస్టులను తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామని భూమయ్య పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన ఆదివాసులను భేషరతుగా విడుదల చేయాలని, వారిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులను కాలరాస్తూ, పోలీసు బలగాలతో అణచివేయాలని చూస్తే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ జే. సంధ్యా కిరణ్మయి




గద్వాల్ జూన్ 01 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం-2026ను పురస్కరించుకొని జిల్లా వైద్య ం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా పాత డిఎంహెచ ఆ.ఫీస్ ఆవరణలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ జె. సంధ్యా కిరణ్మయి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ జి రాజు, డాక్టర్ ప్రసూనారాణి, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్, ఎన్ జి ఓ. అతికుర్ రెహమాన్,జిల్లా వైద్య సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు,ఏఎన్ఎం.లు, ఆశా కార్యకర్తలు,ఎంఎల్ఎలు పి. సిబ్బంది, వైద్య సిబ్బంది ఇటీ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆశా కార్యకర్తలు ర్యాలీ నందు పొగాకు మానండి ప్రాణాలు కాపాడుకోండి,సిగరెట్ కాలిస్తే ఆయుష్షు కాలుతుంది,గుట్కా గుండెకు చేటు,సే నో టు టోబ్యాకో అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి నుండి పాత బస్టాండ్ వరకు కోనసాగింది.

పాత బస్టాండ్, పాత డీఎంహెచ్వో ఆఫీస్ నందు ఆశా కార్యకర్తలకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జె. సంధ్యా కిరణ్మయి మాట్లాడుతూ

ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 80 లక్షల మంది పొగాకు కారణంగా మరణిస్తున్నారు. పొగాకు వాడకం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండెపోటు, పక్షవాతం వస్తాయి. యువత ఈ మహమ్మారికి బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు.జిల్లాను పొగాకు ఫ్రీ జిల్లా గా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. సిబ్బందితో పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ డాక్టర్లు అధికారులు, సిబ్బంది, తదితరులు ర్యాలీలో పాల్గొని వారికి పొగాకు వల్ల కలిగే దుష్ప్రభావాలపై కరపత్రాలు పంపిణీ చేశారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి 23వ వార్షిక మహోత్సవం

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల



చిట్యాల మార్చి 04(విజన్ ఆంధ్ర); చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి 23వ వార్షిక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున సుప్రభాతము పంచామృతాలతో క్షీరాభిషేకం గణపతి పూజ స్వస్తి వాచనము మంటపారాధన నిర్వహించారు. అనంతరం దుర్గా హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తాననీ అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు,కౌన్సిలర్లు జేరిపోతుల నర్సిరెడ్డి,పాటి మాధవరెడ్డి,వనమా వెంకటేశ్వర్లు,బెల్లి సత్తయ్య,ఎద్దులపురి కృష్ణ,

పిశాటి భీష్మా రెడ్డి,సిలివేరు శేఖర్,ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,పల్లపు బుద్ధుడు,కమ్మంపాటి సతీష్,మెట్టు మనోహర్,సల్లరాజు,ఆలయ డైరెక్టర్లు బుద్ద విమల కృష్ణమూర్తి,గంజి వెంకటేశం,వరకంతం నర్సిరెడ్డి,రుద్రరపు లింగస్వామి,జిట్టా సాయిలు,వనమా నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి




కొత్తకోట జూన్ 1 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వము గుర్తించి వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని సిఐటియు జిల్లా కోశాధికారి నిక్సన్ ప్రభుత్వం డిమాండ్ చేశారు సోమ వారం కొత్తకోట మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించి ఎంపిడిఓ వినోద్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నాలుగు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2018 సంవత్సరంలో గత రాష్ట్ర ప్రభుత్వము తీసుకొచ్చిన 51 జీవో ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. కార్మికుడు మృతిచెందితే మట్టి ఖర్చుల పేరుతో 30 వేలు ఇవ్వాలని 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెరిగిన జనాభా ప్రకారంగా జనాభా అవసరాల కోసం నియమించుకున్న కార్మికులకు పని భద్రత కల్పించి పంచాయతి సిబ్బంది అందరిని పర్మనెంట్ చేసి కనీస వేతనము నెలకు 26,000 అమలు పరచాలని కోరారు. 60 సంవత్సరాలు పైబడిన అనారోగ్యం పాలైన సహజ ప్రమాదవశాత్తు మరణించిన వారికి 20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఇతర కారణాల వల్ల పనిచేయలేని కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని ఇప్పటికీ పనిచేస్తున్న కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు అశోక్, రాములు,ఉషన్న, చంద్రయ్య,సాయన్న, శివ,కృష్ణయ్య, రాములు,కమల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్‌కు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాకను స్వాగతిస్తున్నాం

### - రాజకీయ విమర్శలకే పరిమితమై కొల్లాపూర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి ప్రకటనలు ఉండకపోతే సభలోనే నిరసన వ్యక్తం చేస్తాం

### - ప్రజల గొంతుకై ,నిలదీస్తాం.. కొల్లాపూర్ బిజెపి పార్టీ



కొల్లాపూర్ జూన్ 1:(విజన్ ఆంధ్ర) 2023 సాధారణ ఎన్నికల సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు గుప్పెడు అబద్ధాలు,కొండంత హామీలు ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి మూడు ఏండ్లు గడుస్తున్నా..ముచ్చటగా మూడు హామీలను కూడా అమలు చేయలేని చేతగాని,నిస్సహాయ స్థితిలో నేటి కాంగ్రెస్ పాలకులు ఉన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సీఎం హోదాలో రెండోసారి కొల్లాపూర్ నియోజకవర్గానికి వస్తున్న తరుణంలో.. స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరపున కొల్లాపూర్ ప్రజల సమస్యలను మళ్ళీ మీ ముందు ఉంచుతున్నాం భారతీయ జనతా పార్టీ నాయకులు పత్రిక సమావేశంలో అలా తెలిపారు. ఎన్నికల్లో బూటకపు హామీలు ఇచ్చి,గాలి మాటలు చెప్పి, గాలిలో గెలిచిన మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ ప్రజలకు ఇచ్చిన హామీలపై ఇప్పటికైనా నోరు విప్పాలి,ముఖ్యమంత్రి గారితో ప్రకటనలు చేయించండి.

ఈ నెల 4,5వ తేదీన కొల్లాపూర్‌కు వస్తున్న ముఖ్యమంత్రి ,స్థానిక మంత్రి ఇక్కడి నియోజకవర్గానికి ఏం హామీలు ఇచ్చారు. వాటిలో ఎంతవరకు అమలు చేశారు. అనే అంశాలపై స్పష్టమైన ప్రకటన చేయాలి. అలా కాదని మరోసారి కొల్లాపూర్ ప్రజలను మోసం చేసేందుకే మీరు ఈ పర్యటనను ఉపయోగించుకుంటే మాత్రం సహించేది లేదని తేల్చి చెప్తున్నాం.

- కొల్లాపూర్ ప్రయోజనాల కోసం బీజేపీ డిమాండ్లు:

1) కొల్లాపూర్ నియోజకవర్గంలోని మాదాసి కురువలకు తక్షణమే ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి.

2) వాల్మీకి బోయలను తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చాలి.

3)కొల్లాపూర్ అభివృద్ధికి గుండెకాయ లాంటి హార్టికల్చర్,అగ్రికల్చర్ కళాశాలలను ఇక్కడి నుంచి బయటి ప్రాంతాలకు ఎందుకు తరలించారో మంత్రి జూపల్లి కృష్ణారావు సమాధానం చెప్పాలి..

4) వీపనగండ్ల,పెంట్లవెల్లి, చిన్నంబావి మండలాల్లో పెండింగ్‌లో ఉన్న మినీ లిఫ్ట్ ఇరిగేషన్లను తక్షణమే ఏర్పాటు చేయాలి.

5)98 జీవో ద్వారా శ్రీశైలం ప్రాజెక్టు ముంపునకు గురైన నిరుద్యోగ కుటుంబాలకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించాలి మరియు పాలమూరు రంగారెడ్డి,కేఎల్ఐ ప్రాజెక్టులో భూముల కోల్పోయిన రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలి..

6)జీల్దార్ తిప్ప, వీర నాయిని చెరువులకు తక్షణమే సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలి.

7)సింగోటం - గోపాల్ దిన్నె లింకు కెనాల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి.

8)నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా మారి, గుంతలమయమైన గ్రామీణ రోడ్లకు తక్షణమే నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టాలి.

గాల్లో మాటలు చెప్పి కాలం వెళ్లదీసే రోజులు పోయాయి. ఈ నెల 5న కొల్లాపూర్ అడుగుపెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ డిమాండ్లపై కొల్లాపూర్ ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలి. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పాలకులను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం,సీఎం పర్యటనలో సైతం నిరసన తెలియజేస్తాం. ఈ పత్రికా సమావేశంలో బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్టె పంటల ద్వారా భూసారం పెరుగుతుంది

## మండల వ్యవసాయశాఖ అధికారి అంజిత్ కుమార్

జన్నారం, జూన్ 01 (విజన్ ఆంధ్ర) : పచ్చిరొట్టె పంటల ద్వారా భూసారం పెరుగుతుందని జన్నా రం మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ అన్నారు. సోమవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ 2026 సీజన్‌లో పచ్చిసెనగ/పిల్లిపెసర పంటల ప్రోత్సాహకంగా ప్ర భుత్వం సబ్సిడీపై జైంచా, జనుము మరియు పిల్లి పెసర విత్తనాలను సబ్సిడీపై అందుబాటులోకి తె చ్చిందని రైతులు ఈ అవకాశాన్ని రైతులు వినియో గించుకొని భూసారాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఒక బస్తా ద్వారా సుమారు రెండున్న ర ఎకరాల వరకు విత్తనం వేయవచ్చని విత్తనాలు కావలసిన రైతులు మీయొక్క క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి పట్ట పాస్ బుక్, ఆధార్ కార్డు ద్వారా సంప్రదించి ఇంధనపల్లిలోని డీసీఎంఎస్, పోనకల్ లోని పిఏసీఎస్, జన్నారం మండలకేంద్రం లోని ఆగ్రోస్, మురుమడుగులోని ఆగ్రోస్, చింతగూ డ పిఏసీఎస్ సంబంధిత విత్తన సెంటర్లలో రేపటి నుండి విత్తనాలు పొందగలరని తెలిపారు.

# పరిశుభ్రమైన వార్డు నిర్మాణమే లక్ష్యం..



### - పరిశుభ్ర గ్రామం కోసం అందరూ భాగస్వాములు కావాలి

### - మూడో వార్డు కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ

చేవెళ్ల జూన్ 01 (విజన్ ఆంధ్ర): పరిశుభ్రమైన వార్డు నిర్మాణమే మా లక్ష్యమని, పరిశుభ్ర గ్రామం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చేవెళ్ల మున్సిపాలిటీ మూడో వార్డు (దేవుని ఎర్రవల్లి) కౌన్సిలర్ కరికే మీనాక్షిసత్యనారాయణ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ మూడో వార్డు (దేవుని ఎర్రవల్లి)లో సోమవారం పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. నెలకోసారి గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టాలనే నిర్ణయంతో గ్రామంలోని పాఠశాల ఆవరణ, స్కూల్ గ్రౌండ్, వాటర్ ట్యాంక్ పరిసరాల్లో కూరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను పారిశుధ్య కార్మికుల సహకారంతో తొలగించారు. అలాగే వార్డులోని పలు వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను శు భ్రపరిచారు. ఈ సందర్భంగా మీనాక్షి సత్యనారాయణ మాట్లాడుతూ... పరిశుభ్రమైన వాతావరణం అందరి ఆరోగ్యానికి అవసరమని, ప్రజలు పారిశుధ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో చీర శ్రీనివాస్, అంగరెల్లి రాజు, కరికే రవీందర్, సామా విట్టల్ రెడ్డి, అర్జున్ రామకృష్ణ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందిన అశోక్ రెడ్డిని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అయిజ జూన్ 01 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ మేనేజర్‌గా విశిష్ట సేవలందించిన అశోక్ రెడ్డి పదోన్నతిపై వడ్డేపల్లి మున్సిపల్ కమిషనర్‌గా నియమితులై వెళ్లుతున్న సందర్భంగా, అయిజ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, అశోక్ రెడ్డి అయిజ మున్సిపాలిటీ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయనకు లభించిన ఈ పదోన్నతి ఆయన కృషి, అంకితభావం, పరిపాలనా నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొంటూ, వడ్డేపల్లి మున్సిపల్ కమిషనర్‌గా మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర రావు, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు చరణ్ రెడ్డి, పూజారి అశోక్ , చందు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత కోంపల్లి లక్ష్యంగా అవగాహన ర్యాలీ

### సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు చైతన్యం

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య

కోంపల్లి, జూన్ 1 (విజన్ ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య సంరక్షణ లక్ష్యంగా కోంపల్లి సర్కిల్ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై సోమవారం విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా అధికారులు ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, జీవవైవిధ్యానికి, ప్రజారోగ్యానికి కలుగుతున్న దుష్ప్రభావాలను ప్రజలకు వివరించారు. ఒకసారి ఉపయోగించి పారవేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం, నిల్వ, విక్రయం, పంపిణీపై ప్రభుత్వం నిషేధం విధించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, కప్పులు, ప్లేట్లు, గ్లాసులు, స్ట్రాలు తదితర నిషేధిత వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని స్పష్టం చేశారు. వాటికి బదులుగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు, కాగిత సంచులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విక్రయించడం, నిల్వ ఉంచడం లేదా పంపిణీ చేయడం చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరించిన ఆమె, నిబంధనలు ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. "ప్లాస్టిక్ రహిత -- స్వచ్ఛమైన కోంపల్లి" లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) డి. తిరుపతి, ఏఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) పి. కృప, శానిటరీ సూపర్వైజర్ పోతారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు అందరి సహకారం అవసరం

మహబూబ్‌నగర్, అర్బన్ జూన్ 01(విజన్ ఆంధ్ర) : ఆర్.ఎఫ్. ప్రాంతంలోని శ్రీ ఫతేపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో అటవీ శాఖ, ఎండోమెంట్ శాఖల ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్థానిక గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, వన్యప్రాణులకు, జలవనరులకు మరియు ప్రజారోగ్యానికి కలుగుతున్న హానికర ప్రభావాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. అలాగే ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శర్వానన్, ఐఎఫ్ఎస్, సీసీఎఫ్ (జోన్), శివాల రాంబాబు, ఐఎఫ్ఎస్, సిఎఫ్ జోగులాంబ సర్కిల్ మహబూబ్‌నగర్, శివ్ ఆశీష్ సింగ్, ఐఎఫ్ఎస్, డీఎఫ్ఓ మహబూబ్‌నగర్ హాజరయ్యారు. వీరితో పాటు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్థులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు అడవులు, వన్యప్రాణులు, జలవనరులు మరియు ప్రజారోగ్య పరిరక్షణ కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా



నిర్మూలించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని భక్తులు, స్థానిక ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా అద్భుతమైన భవిష్యత్తు కోసం ప్లాస్టిక్‌ను తొలగిద్దాం, ప్లాస్టిక్‌కు నో చెప్పండి -- ప్రకృతిని కాపాడండి, ప్లాస్టిక్ రహిత పర్యావరణం -- భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు వంటి నినాదాలతో ప్రచారం నిర్వహించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# మా సొంత ఇంటి కలను నెరవేర్చిన మా ఎమ్మెల్యే రాజేష్ అన్న కు కృతజ్ఞతలు

తెలకపల్లి, జూన్ 1 (విజన్ ఆంధ్ర)మా సొంత ఇంటి కలను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ అన్న నెరవేర్చడం మాకు సంతోషంగా ఉ ందని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పలువురి లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశం చేయించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో, మార్కెట్ చైర్మన్ రమణారావు, వైస్ చైర్మన్ జంగయ్య, తహసిల్దార్ విజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ బండ పర్వతాలు,సర్పంచి కొమ్ము శేఖర్, ఉపసర్పంచి వారణాసి శ్రీను,ఎంపీడీవో శ్రీనివాసులు,సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ యాదయ్య,ఈవో భాస్కర్ ,వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నల్లమలలో విషాదం:

## - కుటుంబ కలహాలతో ఒంటిపై పెట్రోల్ పోసుకొని చెంచు యువకుడి ఆత్మహత్యాయత్నం

అచ్చంపేట జూన్ 1 ( విజన్ ఆంధ్ర) కుటుంబ కలహాల కారణంగా ఓ చెంచు యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల అడవిలో చోటుచేసుకుంది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లాపూర్ చెంచుపెంటకు చెందిన మండ్లి పరమేష్ (24) అనే యువకుడికి, అతని తల్లికి మధ్య ఆదివారం మధ్యాహ్నం గొడవ జరిగింది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన పరమేష్, మధ్యాహ్నం 3 గంటల సమయంలో తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్నాడు.

గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే మంటలను ఆర్పివేశారు. తీవ్రంగా గాయపడిన పరమేష్‌ను వెంటనే చికిత్స నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

## - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

చారకొండ, జూన్ 01(విజన్ ఆంధ్ర)అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమూ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అచ్చంపేట్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.చారకొండ మండలంలోని తుర్కలపల్లి గ్రామంలో సోమవారం కట్ట అఖిల ఎకాలపు నిర్మల,ఉడుగండ్ల సంతోష, ఉడుగుండ్ల సుజాత లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల ప్రారంబానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్యఅతిధిగా హాజరై లబ్ధిదారుల ఇళ్లను గ్రామ సర్పంచ్ సహదేవ్, లబ్ధిదారలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను దశలవారిగా అందజేస్తామని తెలిపారు. గ్రామంలో మొదటి విడతగా 22 ఇళ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రెండవ విడతగా అర్హులను గుర్తించి మంజూరు చేస్తామని అన్నారు.మండలంలోని వివిధ దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో తహసీల్దార్ ఉమ,ఎంపిడిఓ శంకర్ నాయక్,డీఈఈ హరినాయక్,ఏఈ సురేష్, సర్పంచ్ సహదేవ్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భీముడు నాయక్,నాయకులు బాల్రాం గౌడ్,వెంకట్ గౌడ్,జైపాల్, మహేందర్,వెంకటయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి : ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత

చేవెళ్ల, జూన్ 01 (విజన్ ఆంధ్ర): ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ ప్రవేశాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత పేర్కొన్నారు. 2026 – 27 విద్యా సంవత్సరానికి ప్రథమ సంవత్సరం డిగ్రీ ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సేవల తెలంగాణ (దోస్త్)–2026 మూడో విడత ప్రక్రియ కొనసాగుతోందని ఆమె సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జూన్ 15 వరకు నమోదు, జూన్ 16 వరకు కళాశాల ఎంపికల నమోదు అవకాశం ఉందన్నారు. బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి. జీవశాస్త్రాలు, భౌతిక శాస్త్రాలు కోర్సుల్లో చేరదలచిన విద్యార్థులు నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ 20న సీట్ల కేటాయింపు జరగనుండగా, జూన్ 20 నుంచి 25 వరకు స్వీయ ధ్రువీకరణ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోడ్ 2041 అని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 9490117490 నంబర్‌ను లేదా సమీప మీ సేవా కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

# బడిబాటలో పాల్గొన్న కొల్లాపూర్ మండల విద్యాధికారి. పి. ఇమ్మానుయేలు

కొల్లాపూర్ జూన్ 1:(విజన్ ఆంధ్ర) బడిబాట లో భాగంగా సోమవారం ఎంపీపీ ఎస్ జమల్ గడ్డ ప్రాంతంలో బడిబాట కార్యక్రమంలో కొల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారి పి ఇమ్మాన్యుయల్ పాల్గొని ఆ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లల్ని చేర్పించండి. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చదవడం వల్ల మీడబ్బులు మిగిలిపోతాయని ప్రభుత్వం అందిస్తున్న ఎన్నో అవకాశాలను వినియోగించుకోవచ్చని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో బైక్ క్వాలిఫికేషన్ ఉపాధ్యాయులు తో మెరుగైన విద్యా బోధన ఉంటుందని ప్రతి పాఠశాలలో తెలుగు ఇంగ్లీష్ మీడియంలు ఉన్నాయని మీ బిడ్డల యొక్క భవిష్యత్తుకు మా హామీ అని ఆయన తెలిపారు. అలాగే ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఎంపీపీ ఎస్ జమాల్ గడ్డలోను 6వ తరగతి నుండి 10 వ. తరగతి వరకు ఆర్ ఐ డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిల్లల్ని చేరండి అని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం వారు ఇచ్చే ఉచిత నోట్ బుక్స్, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత యూనిఫామ్,మధ్యాహ్నం భోజనము, వారానికి మూడు గుడ్లు, వారంలో మూడు రోజులు రాగి జావా ఇవ్వడం జరుగుతుంది అని,పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఇది మంచి అవకాశము అని. నూతనంగా ఈ సంవత్సరము నుండి విద్యార్థినీ విద్యార్థులకు ఉదయం వేళ టిఫిన్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో చేర్పించినట్లయితే డబ్బు వృధా అవుతుంది. కావున ఇటువంటి మంచి సదుపాయాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించండి అని తెలియజేశారు .అంతేకాకుండా మన కొల్లాపూర్ మండలంలో మూడు ప్రీ ప్రైమరీ స్కూలు అదనంగా కొత్తగా ఇవ్వడం జరిగినది. 1) ఎంపీపీ ఎస్ చుక్కయపల్లి గ్రామంలో, ఎంపీపీ ఎస్ సింగోటంలో, ఎంపీపీ ఎస్ బోడబండ తండా వీటిలో నర్సరీ,ఎల్కేజీ,యూకేజీ విద్యార్థులకు చేరే అవకాశం కల్పించింది. కావున ఇట్టి గ్రామములో ఉన్న మూడు సంవత్సరాలు పైబడి ఉన్న పిల్లలందరూ సద్వినియోగము చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో జమాల్ గడ్డ ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ టీచర్ ఆర్ ఐ డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్టాఫ్ నాగయ్య, మమత, చంద్రుడు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్కు వినతి పత్రం అందచేత



వెంకటాపురం జూన్ 01 (విజన్ ఆంధ్ర ) వెంకటాపురం ,వాజేడు మండలాలలో నివసిస్తున్న దళిత సామాజిక వర్గాలు తరతరాలుగా స్వతంత్రం పూర్వం నుండి ఏజెన్సీలో ఆదివాసులతో సమాంతరంగా నివాసం కొనసాగిస్తున్నాం. అత్యంత వెనుకబడిన కులాలుగా మాకు సరైన విద్య వసతులు లేవు. ఈ ప్రాంతంలోని విద్యార్థులకు విద్యాభివృద్ధికి తమ నుండి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాసం రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రము లోని రెవెన్యూ కార్యాలయం లో ఉప తహశీల్దార్ మహేందర్ కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో

గతంలో కొనసాగిన ఎస్సీ సంక్షేమ హాస్టల్ సైతం మూతపడ్డాయి ,తద్వారా దళిత విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు అని,

మారుమూల ప్రాంతమైన వెంకటాపురం మండలంలో దళిత సామాజిక వర్గాలు అత్యంత వెనుకబడి ఉండడంతో తమ పిల్లలని దూర ప్రాంతాలకు పంపించలేని పరిస్థితిలో తమ పిల్లల చదువు మధ్యంతరంగా ఆగిపోతున్నాయి.

మారుమూల ప్రాంతాలైన వెంకటాపురం వాజేడు మండలాలకు వచ్చే విద్యా సంవత్సరానికి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రం

ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లేష్ మాదిగ. వాజేడు మండల ఇన్చార్జి యాసం మహేష్ మాదిగ. చిన్న తిరుపతి మాదిగ. ఆనంద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : టిఆర్ఎస్ఇంచార్జ్ నరేష్ నేత

భూపాలపల్లి జిల్లా జూన్ 01 (విజన్ ఆంధ్ర ) తెలంగాణ రక్షణ సేన, భూపాలపల్లి జిల్లా ఇంచార్జి నరేష్ నేత ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి అలాగే వర్షానికి ధాన్యం కోల్పోయిన రైతులకి నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ పి.అశోక్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా నరేష్ నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం నానా తంటాలు పడాల్సి వస్తున్నది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో రబీ పంట కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండడం వల్ల రైతాంగం ఎంతో నష్టపోతున్నది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడంతో రోజుల కొద్దీ పండిన పంటను కాపాడుకోవడం రైతుకు ఇబ్బందిగా మారింది. కొనుగోలు కేంద్రంలో తేమశాతం ఎక్కువ ఉందంటూ ఆలస్యం చేస్తున్నారు. ధాన్యాన్ని ఆరబెట్టడానికి రోజుల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే గడపాల్సి వస్తున్నది. దళారులకు అమ్మితే కనీస మద్దతు ధర రావడం లేదని ప్రభుత్వానికే అమ్మడానికి రైతులు రోజుల కొద్దీ ఎదురు చూడాల్సి వస్తున్నది. కానీ తేమ శాతం ఎక్కువుందని, తూకాల్లో తరుగు తీయడంతో రైతులు నష్టపోతున్నారు. గోనె సంచులు, లారీల కొరత కారణంగా ధాన్యాన్ని తరలించడంలో ఆలస్యమవుతున్నది. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోయి రైతుకంట కన్నీరే మిగులుతున్నది. ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్లముందే కొట్టుకుపోతుంటే వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మబలిదానాలకు పాల్పడుతున్నారు. రైతన్న ప్రాణాలకు, వారి కష్టానికి గుర్తింపు ఇచ్చి వారికి తగిన న్యాయం చేయాలి. వర్షానికి ధాన్యం కోల్పోయిన రైతుకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కోనాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్దిక్, వినోద్, గోవర్ధన్, యూత్ నాయకులు లడ్డు, సన్నీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో తాడిచర్ల విద్యార్థిని ప్రతిభ

## - జాతీయ స్థాయిలో 213వ ర్యాంక్ సాధించిన బండి ప్రతిష్ట

## - గ్రామీణ వైద్యుడు బండి సుధాకర్ కూతురు ప్రతిష్టకు అభినందనల వెల్లువ

మల్హర్, జూన్ 01 విజన్ ఆంధ్ర: భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు బండి సుధాకర్ కూతురు బండి ప్రతిష్ట జేఈఈ అడ్వాన్స్‌డ్–2026 ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. జాతీయ స్థాయిలో జరిగిన ఈ కఠినమైన పరీక్షల్లో ఆమె 213వ ఆల్ ఇండియా ర్యాంక్ సాధించి గ్రామానికి, జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చింది. ఎస్ ఆర్ ఎడుకేషనల్ అకాడమీలో పాఠశాల స్థాయి నుండి కాలేజీ వరకు చదువుకున్న ప్రతిష్ట.. కరీంనగర్ జోన్ నుండి ఈ ఘనత సాధించింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని అయి ఉండి, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించడం పట్ల స్థానికులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిష్టను, ఆమె తండ్రి బండి సుధాకర్‌ను పలువురు అభినందించారు.



## మత్స్య సహకార సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

యాదాద్రి జూన్ 01 వలిగొండ (విజన్ ఆంధ్ర) వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో మత్స్య సహకార సంఘం ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్ వి అశోక్ కుమార్ అధ్యక్షతన సోమవారం ప్రొద్దుటూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కమిటీ అధ్యక్షుడిగా దాసబోయిన రాజు ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా పెద్దబోయిన సత్తయ్య కార్యదర్శిగా పెద్దబోయిన వెంకటేశం కార్యవర్గ సభ్యులుగా బుంగమట్ల నరసింహ తాళ్ల సత్తయ్య బోళ్ల శేఖర్ పెద్దబోయిన అభిరామ్ పెద్ద బోయిన హరిలను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు సభ్యులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

- ధన్వాడలో గ్రామపంచాయతీ భవనం, ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, జూన్ 1 (విజన్ఆంధ్ర) : ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దన్వాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఇందిరమ్మ ఇళ్లను, గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ భవనం నిర్మాణం ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలన సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం



గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డీఓ రవీందర్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీఓ అద్దూరి బాబు, ఎంపీఓ వీరాస్వామి, ఇతర అధికారులు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, ధన్వాడ సర్పంచ్ చిటూరి మహేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో గ్రామపంచాయతీ సర్పంచ్ మైనార్టీ కార్యకర్తలు

## నాటి హామీ.. నేడు కార్యరూపం

బూర్గంపహాడ్ ఖబరస్తాన్‌లో బోరు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపాడు మండల ప్రతినిధి జూన్ 1 (విజన్ ఆంధ్ర ) : ఎమ్మెల్యే పాయం గారికి కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం మైనార్టీ నాయకులు బూర్గంపహాడ్ లోని ముస్లీం మైనార్టీ లకు చెందిన ఖబరస్తాన్ లో సరైన వసతులు లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు గురుతున్న విషయాన్ని గౌరవ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి దృష్టికి మైనార్టీ నాయకులు ఆరు నెలలు క్రితం తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే ఖబరస్తాన్ లో బోరు ఏర్పాటు చేయడంతో పాటు ప్రహరీ నిర్మాణానికి హామీ ఇచ్చారు. హామీలో భాగంగా ఆదివారం నాడు ఖబారస్తాన్ లో బోరు పాయింట్ కొట్టించడం జరిగింది. ఇచ్చిన హామీని కార్యరూపం దాల్చేలా చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారికి బూర్గంపహాడ్ ముస్లీం మైనార్టీ లు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద నాగరాజు భజన సతీష్ వాజిద్ మై పాషా ఆరిఫ్ బాని బండ్ల నాగమణిప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దీపికల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి

- సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ డిమాండ్

బోనకల్ జూన్ 01 (విజన్ ఆంధ్ర): గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు కనీస వేతనం ఉద్యోగ భద్రత ఆరోగ్య భీమా సీసీలు పదోన్నతి పలు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మ ధీర డివిజన్ కార్యదర్శి మరీదు పుల్లయ్య సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గూగుల్ నరేష్ మండల అధ్యక్షులు బోయినపల్లి దివ్య డిమాండ్ చేశారు గ్రామదీపికల పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బోనకల్ మండల తాసిల్దార్ ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు ఈ దీక్షకు సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సంఘీభావం తెలుపటం జరిగింది అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే గ్రామ దీపికల కు కనీస వేతనం ఉద్యోగ భద్రత పలు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అన్నారు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆయన విమర్శించారు గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో గ్రామ దీపికల ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే కాసిం, కొత్తపల్లి నాగయ్య, కొత్తపల్లి నారాయణ, గ్రామ దీపికల మండల కార్యదర్శి దారెల్లి విజయ, కోశాధికారి ఎస్కే మేరా, బి ఉపాధ్యక్షులుగా చేబ్రోలు ఉష, సహాయ కార్యదర్శిగా తోటపల్లి ప్రమీల, సీనియర్ నాయకులు ప్రసూనంబ, బలగాని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిధులున్నా నరకయాతనే..!

- భవానీనగర్‌లో నిలిచిన యూజీడీ, సీసీ రోడ్ల పనులు
- ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌కు కాలనీవాసుల వినతి
- వర్షాకాలం ముందే పనులు పూర్తి చేయాలని డిమాండ్

కొంపల్లి, జూన్ 1 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొంపల్లి సర్కిల్ పరిధిలోని సుభాష్‌నగర్ డివిజన్, భవానీనగర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తారా ఫంక్షన్ హాల్ సమీపంలోని కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ), సీసీ రోడ్ల నిర్మాణ పనులు నెలలుగా నిలిచిపోవడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌కు కాలనీవాసుల తరఫున వినతిపత్రం సమర్పించారు. నిలిచిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. అసంపూర్తిగా వదిలేసిన యూజీడీ పనుల కారణంగా మురుగునీరు రోడ్లపైకి చేరి కాలనీ అంతా దుర్వాసనతో నిండిపోయిందని స్థానికులు తెలిపారు. గుంతలమయమైన రహదారులపై నడవడం, వాహనాలు నడపడం కష్టంగా మారిందన్నారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేస్తున్న అధికారులు కనీస మౌలిక సదుపాయాల కల్పనపై ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం



ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్లపై నిల్వ ఉండే మురుగునీటి కారణంగా దోమల వ్యాప్తి పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపించారు. ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ పనులు ఎందుకు నిలిచిపోయాయో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. యూజీడీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, పనుల పూర్తి గడువును అధికారికంగా ప్రకటించాలని కోరారు.

అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించకపోతే కాలనీవాసులంతా కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి నల్ల జైశంకర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బలరాం, రవివర్మతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



మిర్జాపూర్ గ్రామంలో

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**ఇంటిని ప్రారంభించిన సర్పంచ్ వేల్పుల సంపత్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 1 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో సోమవారం రోజున ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహప్రవేశంను మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్. ఏ .స్వరన్ కుమార్,కార్యదర్శి ప్రసాద్, వార్డు. సభ్యులు జోష్న,పొన్నబోయిన.రేణుక, జి .స్వరూప,బి తిరుపతి, ఇదిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, బి .లక్ష్మి, పిట్టల. కవిత,తరాల.సౌమ్య,గ్రామ ప్రజలు కే. సంపత్. జి.రాజమల్లు,జి.రవి, కాంగ్రెస్, సభ్యులు మహేందర్,తదితరులు మాజీ, సర్పంచ్ లత,రమేష్, రవికుమార్,సునీల్. గ్రామ, సిబ్బంది. పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ వేల్పుల సంపత్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ లకు గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. మీర్జాపూర్ గ్రామానికి ఇండ్లు లేని నిరుపేదలు మిగిలి ఉన్నారని కొత్తగా ఇరవై ఇందిరమ్మ ఇల్లు ప్రత్యేకముగా మంజూరు చేయాలనీ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరారు.

## మున్సిపల్ సిబ్బందికి ఘన సత్కారం...

బోధన్, జూన్ 01(విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణ మున్సిపల్ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. బక్రీద్ పండుగ పురస్కరించుకొని పట్టణంలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పట్టణ సుందరీకరణ చేపట్టినందుకు గాను సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సానిటరీ సిబ్బందికి, కార్మికులకు పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాము, నాయకులు తూము శరత్ రెడ్డి, పాషా, ఆదినారాయణ, జహీర్, మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్, తలారీ నవీన్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీకి ఉత్తమ పర్యావరణ పురస్కారం రావడం స్థానిక ప్రజలకు గర్వకారణం

**- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 1 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీకి ఉత్తమ పర్యావరణ పనితీరు పురస్కారం రావడం హుస్నాబాద్ ప్రజలకు గర్వకారణమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ మున్సిపాలిటీకి 2026 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అందజేస్తున్న ఉత్తమ పర్యావరణ పనితీరు పురస్కారం లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని,రాష్ట్ర వ్యాప్తంగా కేవలం హుస్నాబాద్, సూర్యాపేట మున్సిపాలిటీలు మాత్రమే ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం హుస్నాబాద్ ప్రజలకు గర్వకారణమన్నారు. వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య పరిరక్షణ, హరితాభివృద్ధి, పర్యావరణ సంరక్షణ కార్యక్రమాల అమలులో హుస్నాబాద్ మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు సమిష్టిగా చేసిన కృషికి ఈ అవార్డు నిదర్శనం అన్నారు. పురస్కార ప్రదానోత్సవం 2026 జూన్ 05న తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సనత్ నగర్, హైదరాబాద్ లో అవార్డు అందుకోనున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన కార్యక్రమాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం ఆనందదాయకం. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ , కౌన్సిలర్ ,కమిషనర్ , సిబ్బంది కి , పారిశుద్ధ్య కార్మికులు మరియు హుస్నాబాద్ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

భవిష్యత్తులో కూడా హుస్నాబాద్‌ను పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ఆదర్శ మున్సిపాలిటీగా నిలిపేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# వర్షాకాలానికి ముందే దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

**- జీడిమెట్ల డిప్యూటీ కమిషనర్‌కు బీఆర్ఎస్ నేత వి. నరేందర్ రెడ్డి వినతి**

**- 3వ తేదీ నుంచి ప్యాచ్‌వర్క్ పనులు ప్రారంభిస్తామని అధికారుల హామీ**




జీడిమెట్ల, జూన్ 1 (విజన్ ఆంధ్ర): వర్షాకాలం ప్రారంభానికి ముందే జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని దెబ్బతిన్న రహదారులకు అత్యవసరంగా మరమ్మతుఌలు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి. నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు జీడిమెట్ల సర్కిల్–24 డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శివాజీ సర్కిల్––రాఘవేంద్ర కాలనీ ప్రధాన రహదారి, గోదావరి హోమ్స్ పరిసరాలు, గాయత్రి నగర్, దుర్గా ఎస్టేట్, జీడిమెట్ల విలేజ్‌తో పాటు పలు కాలనీల్లోని రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండి ప్రమాదాల ముప్పు మరింత పెరిగే అవకాశం ఉ ఒదన్నారు. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాత్కాలిక ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని కోరారు. అలాగే పూర్తిగా దెబ్బతిన్న ప్రధాన, అంతర్గత రహదారులకు సంబంధించి ఇంజినీరింగ్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి, శాశ్వత ప్రాతిపదికన సీసీ (జజ), బీటీ (డీ) రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వినతిపత్రం స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ సానుకూలంగా స్పందించి, జూన్ 3 (బుధవారం) నుంచి ప్యాచ్‌వర్క్ పనులు ప్రారంభించి రహదారులపై ఉన్న గుంతలను పూడ్చే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కృష్ణనగర్ కాలనీ అధ్యక్షుడు హరిప్రసాద్, మహానగర్ కాలనీ అధ్యక్షుడు కుమార్, కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధి పెద్ది మల్లేష్, మురళి గౌడ్, అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, రమణరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రత, సౌకర్యాలు, రవాణా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారి సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని నరేందర్ రెడ్డి కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీరామ్‌నగర్‌లో మౌలిక వసతుల దుస్థితి..

**ప్రజలతో కలిసి సమస్యలను పరిశీలించిన భరత్ సింహారెడ్డి**

**- రోడ్లు, స్ట్రీట్‌లైట్లు, స్పీడ్ బ్రేకర్ల సమస్యలతో స్థానికుల అవస్థలు**

**తక్షణ చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్, జూన్ 1 (విజన్ ఆంధ్ర) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్, కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్, గాయత్రి నగర్ ప్రాంతంలో మౌలిక వసతుల సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు దెబ్బతినడం, స్ట్రీట్‌లైట్లు సరిగా పనిచేయకపోవడం, అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.



ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన భరత్ సింహారెడ్డి స్థానిక కాలనీ, అపార్ట్మెంట్ వాసులతో కలిసి సోమవారం శ్రీరామ్‌నగర్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనీష్ గెలాక్సీ, అంబియన్స్, వాసవి నందనం, సంధ్యా వర్షిని అపార్ట్మెంట్లతో పాటు ఎంఎల్ఎస్ కాలనీ పరిసరాలను సందర్శించి నివాసితుల నుంచి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో రోడ్లు అధ్వాన్నంగా మారడం వల్ల ప్రయాణాలు కష్టంగా మారాయని, రాత్రి వేళల్లో తగినంత వీధి దీపాలు లేకపోవడం వల్ల భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. అలాగే పాఠశాలలు, నివాస ప్రాంతాల సమీపంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం ప్రమాదాలకు దారితీస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలను విన్న భరత్ సింహారెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉ న్న పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని రోడ్ల మరమ్మతులు, స్ట్రీట్‌లైట్ల ఏర్పాటు, అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, సమస్యల పరిష్కారం వరకు తన పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనీష్ గెలాక్సీ అపార్ట్మెంట్‌కు చెందిన పాపయ్య దొర, గంగేశ్వరరావు, నిఖిల్, కైలాసం, ఖాజా హుస్సేన్, రాజేష్, అనిల్, సాయికిరణ్, సూర్య, సంధ్యా వర్షిని పెర్ల్ అపార్ట్మెంట్‌కు చెందిన దామోదర సుభాష్, చంద్రబోస్, విద్యాసాగర్, ప్రవీణ్, నాగేశ్వరరావు, వాసవి నందనం అపార్ట్మెంట్‌కు చెందిన కృష్ణ పోకల, రామకృష్ణ, సంతోష్, వినోద్, అంబియన్స్ అపార్ట్మెంట్‌కు చెందిన కరుణాకర్, ఎర్రబల్లి, రాహుల్ కుటల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ అండ్ ఎం ఎల్ ఉచిత ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి మే 1 (విజన్ ఆంధ్ర): భువనగిరి పట్టణంలో డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఎఐ అండ్ ఎం ఎల్ ఉచిత ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , కలెక్టర్ అనురాగ్ జయంతి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఉచిత ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి , మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బోధన్ ప్రజావాణి కి 8 ఫిర్యాదులు...

బోధన్, జూన్ 01(విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ ప్రజావాణి కార్యక్రమాన్ని పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఎం.విజయ కుమారి డివిజన్ స్థాయి అధికారులతో కలిసి సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. భూ సమస్యలు, ఆసరా పెన్షన్, పెండింగ్ బిల్లులు, ఇసుక రవాణా, నిజాం సాగర్ కెనాల్ నీటి సమస్య, ఉద్యోగ సమస్య, మొదలుకొని, 8 ఫిర్యాదులు నమోదు అయినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## చౌటాకూర్ లో రైతు శ్రీశైలం అనుమానాస్పద మృతి

లి చౌటాకూర్ శివారులో చెట్టుకు ఉరివేసుకొని రైతు శ్రీశైలం మృతి

చౌటకూర్ జూన్ 01 ( విజన్ ఆంధ్ర) చౌటాకూర్ శివారులో చెట్టుకు ఉరివేసుకొని అనుమానాస్పద స్థితిలో రైతు శ్రీశైలం (50) మృతి. గత కొద్ది రోజులుగా భూ తగాదాలతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న శ్రీశైలం. మృతుని కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పుల్కల్ పోలీసులుఆత్మహత్యకు కారణాలు

గత కొన్ని రోజులుగా భూ తగాదాల విషయంలో శ్రీశైలం తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ గొడవలే ఆయన ఆత్మహత్యకు దారితీశాయని ప్రాథమిక విచారణలో వెల్లడైంది. భూమి విషయంలో జరుగుతున్న సమస్యల వల్ల ఆయన తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్నట్లు బంధువులు పేర్కొన్నారు.పోలీసుల దర్యాప్తు

మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పుల్కల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మరణం వెనుక ఉన్న అసలు కారణాలను తెలుసుకోవడానికి పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఆత్మ రక్షణ కోసం కరాటే కరాటే నేర్చుకోవాలి

బూర్గంపాడు మండల ప్రతినిధి జూన్ 1 (విజన్ ఆంధ్ర )

కరాటే అకాడమీలో పిల్లల భవిష్యత్ కు ఇది ముగింపు కాదు ఇది ఆరంభం అని తెలిపారు బత్తుల కిరణ్ కరాటే మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఫోర్త్ డాన్ ఇండియన్ కోచ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మేజర్ గ్రామపంచాయతీ సారపాక లో కిరణ్ కరాటే అకాడమీలో సమ్మర్ క్యాంపు క్లోజింగ్ ప్రోగ్రాం కిరణ్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బత్తుల కిరణ్ మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఫోర్త్ డాన్ ఇండియన్ కోచ్ బృందం చే కరటి క్లాసులు పిల్లలతో చేపించడం జరిగింది

నేటి సమాజంలో ఆడపిల్లలు తప్పకుండా ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి అని మెసేజ్ తెలిపారు ఈరోజు శిక్షణ ముగింపు కాదు మీ భవిష్యత్తుకు ఇది ఆరంభం ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్సై మేడి ప్రసాద్



సారపాక సర్పంచ్ గుగులోత్ శివరాం కిషోర్ నాయక్ ఉప సర్పంచ్ కన్నదార రమేష్ ఐటీసీ పీఎస్పీడీ టి ప్రెసిడెంట్ కనకమెండ్ల హరిప్రసాద్ ఎఖుఖజ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ మాగంటి సాయి సూర్య కో డైరెక్టర్ లిటిల్ ఫ్లోర్ స్కూల్ భద్రాచలం పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## రోడ్డు సమస్యపై.. ప్రజా ప్రతినిధుల పట్టింపేది..?



వాజేడు,జూన్1(విజన్ ఆంధ్ర): చెరుకూరు-ధర్మవరం రహదారి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవట్లేదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి దావూద్ అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్మవరం రహదారి దిగ్బంధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ.. మంత్రి సీతక్క, కలెక్టర్ కు రోడ్డు సమస్యపై విన్నవించుకున్న ఫలితం లేదన్నారు. వాజేడు మండలంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు రోడ్డు సమస్యను ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకువెళ్లలేదని ప్రశ్నించారు. వాజేడు సిపిఎం కార్యదర్శి రఘుపతి మాట్లాడుతూ.. ధర్మవరం రహదారిపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని బలవంతంగా పోలీసులు అరెస్టులు చేయడం ప్రభుత్వ దుర్మార్గపు చర్య అన్నారు. రోడ్డు సమస్య పరిష్కారం కాకపోతే.. బంద్ లతో పాటు జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జజ్జరి దామోదర్, బచ్చల కృష్ణ బాబు,చంద్రశేఖర్,సత్యం,నరేష్ యశోద, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మత్స్యకారుడు మృతి

గట్టు జూన్ 01 (విజన్ ఆంధ్ర) : చేపలు పట్టుకోవడానికి వెళ్తున్న మత్స్యకారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొర్లఖాన్దొడ్డి గ్రామ కాలువ సమీపంలో చోటుచేసుకున్నది. ఈ సంఘటనపై గట్టు ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గట్టు గ్రామానికి చెందిన మత్స్యకారుడు రంగస్వామి (50) చేపలు పట్టడానికి అంటూ ఆదివారం గట్టు నుశీచి గొర్లఖాన్ దొడ్డిలోని బురెడ్డి బాయి కుంటలో చేపలు పట్టడానికి కు పోవుతుండగా మార్గమధ్యలో కాలువ సమీపంలో తను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో ఆయనకు గాయాలయ్యాయి. ఆయనను గట్టు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి లోనే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలిపారని ఎస్సై చెప్పారు. అనంతరం డెడ్ బాడీని గద్వాల జిల్లా ఆస్పత్రికి తరలించాము. సోమవారం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈయనకు ఇద్దరు పిల్లలు భార్య ఉన్నారు. ఈ సంఘటనపై భార్య అంజనమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారమే ప్రాధాన్యం

**- ప్రజావాణి కార్యక్రమంలో స్పష్టం చేసిన సిఎంసీ డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య**

**- ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

కొంపల్లి, జూన్ 01: (విజన్ ఆంధ్ర); ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టాలని కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) సర్కిల్--56 డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ఆదేశించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆమె స్వయంగా పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, నిర్దిష్ట కాలపరిమితిలో నివేదికలు సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. సోమవారం నిర్వహించిన



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం మూడు ప్రధాన వినతులు అందాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి:

1. అక్రమ నిర్మాణాలపై చర్యల కోసం విజ్ఞప్తి

మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఒక షెడ్‌పై తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఫిర్యాదు చేశారు.

2. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోరుతూ వినతి

ఉమా మహేశ్వరి కాలనీలో మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.

3. కల్వర్టు పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్

పాండు బస్తీలో ఇప్పటికే మంజూరైన కల్వర్టు నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని, తద్వారా రవాణా ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత విభాగాలకు బదిలీ చేశామని ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య తెలిపారు. ప్రజల సమస్యలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, నిర్దేశిత కాలపరిమితి లోగా పరిష్కరించేందుకు యంత్రాంగం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. నిర్లక్ష్యం లేదా జాప్యం చోటు చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ విభాగాధికారులు, సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కల్వకుర్తిలో ఉప్పల వెంకటేష్ పర్యటన



కల్వకుర్తి జూన్ 02 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మంగళవారం కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో పర్యటించనున్నారు. ఉదయం 12 గంటలకు ప్రారంభమయ్యే ఈ పర్యటనలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ముందుగా కల్వకుర్తి ఎంఆర్వో కార్యాలయం ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించనున్నారు. తదుపరి కల్వకుర్తి బస్ స్టాండ్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని 78 రోజుల పాటు నిర్వహించిన అంబలి కేంద్రం మరియు చలివేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉప్పల వెంకటేష్ అభిమానులు, ట్రస్ట్ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## పెద్ద శంకరంపేట్ నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన నారాయణ



పెద్ద శంకరంపేట్: జూన్1: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండల నూతన తహసిల్దార్ గా నారాయణ సోమవారం బాధ్యతను చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టరేట్ లో సూపరింటెంట్ గా విధులు నిర్వహించి. అనంతరం పెద్ద శంకరంపేట తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టినాను అని ఆయన అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలకు తెలియజేశారు.

# బూత్ స్థాయిలో బీజేపీ బలం చూపిస్తాం: – తల్లోజు ఆచారి

కల్వకుర్తి జూన్ 1 (విజన్ ఆంధ్ర) : కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన బీఎల్ఏ-2 ఏజెంట్లు, బూత్ అధ్యక్షుల సమావేశంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, బీజేపీ నాయకుడు తల్లోజు ఆచారి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. గత పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించిన ఈ పార్టీలకు బీజేపీ కార్యకర్తలే గట్టి సమాధానం చెబుతారని పేర్కొన్నారు. బూత్ స్థాయిలో ప్రతి ఓటరును కలిసి వాస్తవాలను తెలియజేస్తామని అన్నారు.

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై మాట్లాడుతూ, బోగస్ ఓట్ల రాజకీయాలకు ముగింపు పలికేందుకే కేంద్ర ఎన్నికల సంఘం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరును ఓటరు జాబితాలో చేర్చే బాధ్యత బీఎల్ఏ-2 ఏజెంట్లు, బూత్ అధ్యక్షులపై ఉందని తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, సుపరిపాలనను ప్రజలకు చేరవేస్తామని చెప్పారు. కుటుంబ పాలన, అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, ఎస్ఐఆర్ తాలూకా కోఆర్డినేటర్ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, గోరటి నరసింహ, కృష్ణ గౌడ్, సురేందర్ గౌడ్, సర్పంచులు కృష్ణారెడ్డి, ఎల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, దండు శ్రీను, నరెడ్ల శేఖర్ రెడ్డి, రహమతుల్లా, బాబీ దేవ్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, విజయ్, పెద్దారి పర్వతాలు, శ్రీశైలం, కుడుముల రాంరెడ్డి, చందు ముదిరాజ్, శివాజీ, శ్రీకాంత్, వెంకటరమణారెడ్డి, జీడిపల్లి శ్రీను, లల్లు యాదవ్, అరవింద్ రెడ్డి, హుస్సేన్, నాప శివ, దేవర్ల మహేష్, శశి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో బూత్ కమిటీల బలోపేతం, ఎస్ఐఆర్ ప్రక్రియలో పూర్తి భాగస్వామ్యం, ప్రతిపక్షాల ప్రచారాలకు సమర్థవంతంగా స్పందించడం వంటి అంశాలపై కార్యకర్తలకు స్పష్టమైన కార్యాచరణను వివరించారు.

# హుస్నాబాద్ లో స్లాటర్ హౌస్ నిర్మించాలి

**బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 1 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీలో యుద్ధ ప్రాతిపదికన స్లాటర్ హౌస్ నిర్మించాలని బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి, పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో గతంలో గ్రామ పంచాయతీ గా ఉన్నప్పుడు గొర్లు, మేకలు, కోళ్ల తదితర మాంసం విక్రయాలపై పశువుల డాక్టర్లు నాణ్యత నిర్ధారణ చేసిన తర్వాత, వాటిపై ముద్రలు వేసేవారని,నిబంధనల ప్రకారం మటన్,,చికెన్ అమ్మే దుకాణదారులు ముద్రలు వేసిన వాటిని మాత్రమే అమ్మవలసి ఉంటుందన్నారు. ఇట్టి పరీక్షలకు గతంలో గ్రామపంచాయతీ కి కొంత ఫీజు రూపంలో ఆదాయం వచ్చేదని,ఇప్పుడు హుస్నాబాద్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని,రెండుసార్లు పరిశుభ్రమైన నగరంగా అవార్డులు కూడా వచ్చాయి కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఉన్న మున్సిపల్ పాలకవర్గం మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు కానీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కనీస ఆలోచన కూడా చేయడం లేదన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం తీవ్ర నిర్లక్ష్యం



చేయడం జరుగుతుందని,హుస్నాబాద్ లో ప్రజలు తినే మాంసం చికెన్ నాణ్యతగా ఉన్నదా? లేదా? తెలుసుకొనే పరిస్థితి లేదన్నారు.ప్రజలు దుకాణదారులు నిర్ణయించిన ధరకు రూపాయలు చెల్లిస్తున్నారని,అదే విధంగా బార్లలో,హోటల్లో ఆరోగ్యకరమైన మాంసము, చికెన్ విధిగా అందించాలన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని వెంటనే నిధులు కేటాయించి స్లాటర్ హౌస్ నిర్మించాలని బీఎస్పీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.స్లాటర్ హౌస్ నిర్మించకపోతే పెద్ద ఎత్తున ప్రజలతో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేగల వెంకటేష్, దుంద్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల దగ్గర తాళాలు - కమ్యూనిటీ హాల్‌లో చెత్తాచెదారం

## నిరుప యోగంగా మహిళా మండలి భవనం, నీటి కొరతతో అల్లాడుతున్న ప్రజలు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 1, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు, సోమవారం కె.పి.హెచ్.బి డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ప్రధానంగా గతంలో నిధులు మంజూరు అయిన జరుగుతున్న నూతన పైపు లైనులు ,రోడ్ల పనులు ఇతర అభివృద్ధి కార్యక్రమాలని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత కెసిఆర్ ప్రభుత్వం హయాంలో కూకట్పల్లి నియోజకవర్గం లో కేపిహెచ్.బి డివిజన్ కు వందల కోట్ల నిధులు మంజూరు చేయించి నిరుపేదలకు ఉపయోగపడేటట్లు అనేక కార్యక్రమాలు నిర్వహించుకున్నామని, ఇందులో ప్రధానంగా నాలుగో



ఫేస్ లోఉంటున్న నిరుపేదలకు , ఇతర ప్రాంతాల వారికి ఉపయోగపడేటట్లుగా అత్యాధునిక సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీసం దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, అడిగితే కాంగ్రెస్ నాయకుల దగ్గర తాళాలు ఉంచుకుని ఈ కమ్యూనిటీ హాల్ కు చెత్తాచెదారం బూజులు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదా అభివృద్ధి? నిరుపేదలకు తక్కువ రుసుముతో వారికి శుభకార్యాలు చేసుకునే విధంగా దీన్ని ఉపయోగించాలని ఉద్దేశంతో కట్టించామని,కనీసం అధికారులు కూడా కాంగ్రెస్ నాయకులకు భయపడి ఇలా ప్రజలకు ఉపయోగపడే ప్రాపర్టీలను నిర్వీర్యం చేస్తున్నారని,ఇప్పటికైనా ప్రజలు దీన్ని గమనించాలని కోరారు. అలాగే మహిళా మండలి భవనం కూడా మహిళలకు ఉపయోగపడే విధంగా నిర్మించామని దాన్ని కూడా ఇదే స్థితిలో తీర్చిదిద్దారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నిరుపేదలకు మంచినీరు ఇబ్బంది రాకుండా పైపు లైనులు వాటర్ ట్యాంకులు నిర్మించడమే కాకుండా ఉచిత మంచినీటిని అందించామని,ఇప్పుడు నీటి కొరతతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే పార్కులు, స్విమ్మింగ్ పూల్స్ ఇండోర్ స్టేడియంలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటే కాంగ్రెస్ నాయకులు వాటన్నింటికీ బూజు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కనీసం ప్రజల గురించి కూడా ఆలోచించడం లేదని,తాను ఎప్పుడూ అభివృద్ధికి సహకరిస్తానని కానీ ఈ విధంగా చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, అన్ని విభాగాల అధికారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ సాహిత్య సంపదను కాపాడుకోవాలి

### -- పొట్లపల్లి శ్రీధర్ రావు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 01, (విజన్ ఆంధ్ర) : వారసత్వ సాహిత్య సంపదను కాపాడుకోవాలని చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. సోమవారం చిల్పూరుగుట్ట దేవస్థాన సన్నిధిలో నెల్లుట్ల ఫౌండేషన్ కళాపీఠం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ రాయబారం పద్యనాటకం ప్రదర్శన ప్రదర్శించారు. ఈసందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ శ్రీ తిరుపతి వెంకటకవుల అమూల్య సాహిత్య సంపదను నేటి తరానికి చేరువ చేసే కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. నాటకంలోని పద్యాలు, నటీనటుల అభినయం, సంగీతం ప్రేక్షకులను అలరించాయని తెలిపారు. ధర్మం, నీతి, సంస్కృతి విలువలను గుర్తు చేశాయన్నారు. తెలుగు పద్యనాటక కళారూపాన్ని పరిరక్షిస్తూ ప్రోత్సహించడానికి నిరంతరం కృషి చేస్తున్న నెల్లుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నెల్లుట్ల రవీందర్ రావుని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ద్వారా యువతకు మన సాహిత్య వారసత్వం పరిచయం అవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని గొప్ప కళా కార్యక్రమాలను నిర్వహించి తెలుగు సంస్కృతి వైభవాన్ని చాటాలని కోరారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్స్ సభ్యులు, కళాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు నుండి హైదరాబాద్ కు బస్ సర్వీస్ ను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

-ధర్మసాగర్ విజన్ ఆంధ్ర ప్రతినిధి: -వేలేరు మండల కేంద్రంలో వేలేరు నుండి హైదరాబాద్ కు వెళ్లే కొత్త ఎక్స్ప్రెస్ బస్ సర్వీస్ ను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికులు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ ఎక్స్ప్రెస్ సర్వీస్ ద్వారా మహిళలు ఉచిత ప్రయాణం సదుపాయాన్ని పొందవచ్చు అన్నారు, ఈ సందర్భంగా వేలేరు గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ వేలేరు మండలం ధర్మసాగర్ మండలం సంబంధించి నూతన బస్సును ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో,డిపో మేనేజర్ , తహసిల్దార్,ఎంపీడీవో,, మరియు వివిధ గ్రామాల సర్పంచులు నాగరాజు,అశోక్ , మనోజ్, శ్రీనివాస్ , సాంబయ్య , కిరణ్, రాజు, అరుణ నాగరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ఉప సర్పంచులు శ్రీకర్, రమేష్ పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### - రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



కాటారం, జూన్ 1 (విజన్ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి తదితరులు మొక్కలు నాటారు. అనంతరం ప్రజలు ఇండ్లలో పండ్ల మొక్కలు నాటేందుకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. చెట్లు తగ్గిపోవడం వల్ల వాతావరణంలో పెను మార్పులు వస్తున్నాయని, ఓజోన్ పొర దెబ్బతిని వాతావరణంలో వేడి పెరుగుతుందని తెలిపారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాలు మరియు పట్టణాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 1, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ మాలతి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి అదనపు కలెక్టరు (122) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ, ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో 'విజయ్' కేతనం

### - కాంగ్రెస్ పార్టీ నమ్మిన సైనికుడు "విజయ్ కుమార్ నాయుడు

### - అతడే ఒక సైన్యం

చర్ల ,జూన్ 1 (విజన్ ఆంధ్ర): సాధారణంగా నాయకులు ఎన్నికల అప్పుడు మాత్రమే ప్రజల ముందుకు వస్తారు, కానీ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ, ప్రజల కష్టాలనే తన కష్టాలుగా భావించే నాయకులు కొందరే ఉంటారు, అలాంటి అరుదైన, నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు

జెండా మోసిన సైనికుడి నుండి జన హృదయ నేతగా

విజయ్ కుమార్ నాయుడు కేవలం పదవుల కోసం వచ్చిన నాయకుడు కాదు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, ఎండనక, వాననక కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోసిన నిజమైన కార్యకర్త. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతో, అహర్నిశలు కష్టపడి పనిచేసిన ఆయన శ్రమను, నిబద్ధతను కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించింది, ఆయన కష్టానికి ప్రతిఫలంగా, పార్టీని



మరింత బలోపేతం చేసే బాధ్యతను అప్పగిస్తూ ఆయనను మండల అధ్యక్షుడిగా నియమించింది , వచ్చిన అవకాశాన్ని వినియోగిస్తూ ప్రజల కోసం పనిచేస్తానని చెప్పుకొచ్చారు

మండల ప్రజల గుండెల్లో కొలువైన 'అండ'

మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి పల్లె విజయ్ కుమార్ నాయుడుకి సుపరిచితం, అలాగే మండల ప్రజలందరికీ ఆయన ఒక నమ్మకమైన ఆప్తుడు, కేవలం ఏసీ రూములకు పరిమితం కాకుండా, ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం ఆయన నైజం, మండలంలో



ఎవరికి ఏ కష్టం వచ్చినా, ఏ అర్ధరాత్రి ఆపద వచ్చినా నేనున్నాను కాంగ్రెస్ పార్టీ మీకు తోడుగా ఉంటుంది అంటూ ముందుండే ధైర్యం ఆయన, కష్టపడే గుణం, కన్నీళ్లు తుడిచే మనసు ప్రజా సేవ అంటే అధికారం కాదు, అదొక బాధ్యత అని నమ్మిన వ్యక్తి విజయ్ కుమార్ నాయుడు, పేదవాడి కష్టం తెలిసిన వ్యక్తిగా, ప్రజల అవసర తీర్చడమే ధ్యేయంగా ఆయన ముందుకు సాగుతున్నారు

తిరుగులేని నాయకత్వం ఉజ్వల భవిష్యత్తు తన కష్టించే తత్వంతో, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీని అజేయ శక్తిగా తీర్చిదిద్దుతున్నారు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కాంగ్రెస్ జెండాను మరింత ఎత్తుకు ఎగరేస్తూ, మండల ప్రజల ఆశల దీపమై ముందుకు సాగుతున్న విజయ్ కుమార్ నాయుడు నాయకత్వం మండలానికి శ్రీరామరక్ష అంటూ మండల ప్రజలు అర్థన్వాలు వ్యక్తం చేస్తున్నారు